



## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి


కలెక్టర్ డా.సత్యశారద

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 03, నవంబర్ 2025 16 పేజీలు

# స్వచ్ఛతకు.. ప్రత్యేక కార్యచరణ

2 లో..

## పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వము ఈ విద్యా సంవత్సరం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలను అమలు చేస్తూ ముందుకెళ్తుంది. వివిధ పథకాల కింద నిధులను విడుదల చేస్తూ పాఠశాలల అభివృద్ధికి బాటలు వేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసే నిధులతోపాటు పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు కూడా నిధులు విడుదల కావడంతో అభివృద్ధి పదంలో పాఠశాలలు నడుస్తున్నాయి. విద్యార్థుల సంఖ్య కూడా ఈ విద్యా సంవత్సరం పెరిగింది. సౌకర్యాల కల్పనతో పాటు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేయడము సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో పలు కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేయడం పాఠశాలల బలోపేతానికి దోహదపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 5 అంశాలతో కూడిన 5.0 ప్రత్యేక కార్యాచరణ అమలుకు రాష్ట్ర విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అక్టోబర్ 31న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 5.0 కార్యాచరణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

ప్రభాతవార్త, మహబూబాబాద్ బ్యూరో

ఆదర్శ కమిటీ సభ్యులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమం అమలులో భాగస్వామ్యం అవుతున్నారు. వారం రోజులపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. గత మూడు రోజులుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉమ్మడి

**అందరి భాగస్వామ్యంతో అమలు**

**పాఠశాలలకు కలగనున్న మహర్దశ**



# కాళేశ్వరంలో మార్మోగిన.. శివనామస్మరణ

2 లో..

**భక్తి పారవశ్యంతో తులతూగిన ఆలయ ప్రాంగణం...**

**దీపారాధన దీపదానాలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు...**

**ఆదివారం స్వామివారి ఆదాయం రూ.3,56,000**

మహాదేవపూర్, నవంబర్ 2 ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో తూలతూగింది. కార్తీక మాసం పంచరత్నాల పవిత్ర పర్వదినం సందర్భంగా ఆదివారం సెలవు రోజు కావడంతో కాళేశ్వర ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం పంచరత్నాల రెండవ రోజు కావడంతో ఆలయ అర్చకులు,సిబ్బంది



2 లో..

## బయ్యారం మండలంలో లుక్ యాప్..

# ఘరానా మోసం

**20 వేలు డిపాజిట్ చేస్తే రోజుకు 7 వందలు డబ్బులిస్తా మంటూ బురిడీ....?**

**సుమారు 2 కోట్ల రూపాయలు వరకు నష్టపోయిన బాధితులు**

బయ్యారం, ప్రభాతవార్త, నవంబర్ 2

సైబర్ నేరాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత అప్రమత్తం చేస్తున్నా..సామాన్యుల అత్యాశ ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్ళు కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారు.తాజాగా 'లుక్ఖి యాప్ పేరుతో వందలాది మంది మోసం పోయినట్లు మండలలో బాధితుల ఆవేదన చెందుతున్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి.లుక్ యాప్లో రూ.20 వేలు డిపాజిట్ చేస్తే తిరిగి రోజుకు రూ.700 చెల్లిస్తారని సమాచారం.రోజు విత్ డ్రా చేసుకోవచ్చు అని,అలాగే మీ పేరుతో వేరే వాళ్లను చేర్పిస్తే అదనంగా మరో 5 వేలు ఇస్తామంటూ నమ్మించడంతో వందలాది మంది సదరు యాప్లో

## స్వచ్ఛతకు ప్రత్యేక కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా వ్యాప్తంగా 5.0 కార్యాచరణ కొనసాగుతుంది. పాత భవనాలను గుర్తించాలి. ప్రమాదకర నిర్మాణాలను మండల స్థాయి అధికారులు పరిశీలించి గుర్తించి కూల్చివేసేందుకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉంటే డీఈఓ లకు నివేదించాలి. పాఠశాలల్లో ప్రహరీ గోడలు, ప్రధాన గేట్లు తదితర సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేవా పరిశీలించాలి. పాఠశాలల్లో పాత ఫర్నిచర్ ఉంటే పాడైన వస్తువులు, ప్లాస్టిక్, మెటల్ వస్తువులు వేరుచేసి స్క్రాప్ కు వేయాలి. పాడైన వస్తువులను సురక్షితంగా తరలించాలి. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలి. కాల్చవద్దని అధికారులు సూచించారు. ఇంజనీరింగ్ అధికారులతో కూడిన కమిటీ జాబితా తయారు చేయాల్సి ఉంటుంది. పాఠశాలల ఆవరణలో చెత్త, చెదారం తొలగించాలి. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ వేసి శుభ్రం చేయాలి. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట గదులు ఉంటాయి. వంట గదులలో తగినంత వెలుతురు ఉండేలా అగ్ని ప్రమాద నివారణ, గ్యాస్ సిలిండర్ ల లీకేజీ వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించాలి. పాఠశాలల గోడలపై ఆరోగ్య సంరక్షణ అంశాలకు సంబంధించి సందేశాల రూపంలో రాయాలి. అత్యవసర నెంబర్లను పాఠశాల ముందు సూచికలో రాయాలి. పాఠశాలల లో విద్యుత్ వైర్లు స్విచులు విద్యుత్తు పరికరాలు పనిచేయకపోతే తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలి. ట్యూబ్ లైట్ లు కూడా సక్రమంగా వెలిగేలా చూడాలి. ఎం సి బి లు అమర్చి ఎర్తింగ్ ఏర్పాటు చేయాలి. తీగలు వేలాడకుండా చూడాలి. ఈ పనులన్నీ పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. అక్టోబర్ 24 నుంచి 31 వరకు ఎస్ ఏ1 పరీక్షలు నిర్వహించారు. దీంతో కొన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రారంభించలేదు. కొన్ని పాఠశాలల్లో కొనసాగుతుంది. నేటి నుంచి 5.0 ప్రత్యేక కార్యాచరణ మరింత ఊపందుకొనుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల , పీఎం శ్రీ తదితర పథకాలతో పాఠశాలల రూపురేఖలు మారాయి. ఎన్నో సౌకర్యాలను కల్పించుకోగలిగారు. దీంతో విద్యార్థుల సంఖ్య కూడా బాగా పెరిగింది. ఆంగ్ల మాధ్యమానికి విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చింది. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను కొనసాగిస్తున్నారు. మెరుగైన ఫలితా లు సాధించేందుకు కృషి చేస్తున్నారు. అభ్యాస దీపికలను కూడా అందజేశారు. ఈ దీపికలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయి. వార్షిక పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకునేందుకు ఉపయోగపడతాయి. ఈ క్రమంలోనే 5.0 కార్యాచరణతో ప్రభుత్వ పాఠశాలలకు మరింత మహర్దశ కలగనుంది.

## బయ్యారం మండలంలో లుక్ యాప్ ఘరానా మోసం

(మొదటి పేజీ తరువాయి..)

పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టినట్టు సమాచారం. ఒకటి, రెండు వారాలు బాగానే చెల్లింపులు చేయడంతో చాలామంది రూ. లక్షల్లో డిపాజిట్ చేశారనీ పబ్లిక్ టాక్. తీరా సాంకేతిక కారణాలు చూపి కొన్ని వారాలుగా చెల్లింపులు నిలిపివేయడంతో మోసపోయామని యాప్ లో పెట్టుబడి పెట్టిన బాధితులుగ్రహించారు. ఎక్కడ బయటకు చెబితే పరువుపోతుందోనని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. మండల కేంద్రంతో పాటు జగ్గుతండ, వెంకట్రాంపురం, శోక్ల తండా, బాలాజి పేట, ఉప్పలపాడు, లక్ష్మి నర్సి హపురం, గౌరారం, కొత్తపేట, ఇర్సు లాపురంతో పాటు మండల వ్యాప్తంగా వందలాది మంది యువత, గృహిణులు ఉన్నట్లు సమాచారం. వీళ్లతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు చేసె ఉపాధ్యాయులతో పాటు మరికొందరు ప్రభుత్వ ఉద్యోగులు సైతం డబ్బులు పెట్టి మోసపోయి నట్లు తెలుస్తోంది. యాప్ నిర్వాహకులు గొలుసుకట్టు విధానంలో మోసానికి పాల్పడుతున్నాట్లు తెలుస్తుంది. లుక్ యాప్ పేరుతో యాప్ రూపొందించి వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం కల్పించారని సమాచారం. డబ్బు డిపాజిట్ చేస్తే ప్రతిరోజు ఆదాయం పొందవచ్చని నమ్మబలకడంతో చాలామంది ఆకర్షితుల య్యారనీ, ఈ యాప్లో స్కీమ్ రూపొందించిన వారు కనిష్ఠంగా రూ.20 వేల నుంచి మొదలై గరిష్ఠంగా లక్షల వరకు డిపాజిట్ చేసేలా ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. డిపాజిట్ మొత్తాన్ని బట్టి రోజుకు కొంత చొప్పున ఖాతాలో జమ చేస్తారు. జమ అయినా సొమ్మును రోజు విత్ డ్రా చేసుకునేలా సాఫ్ట్ వేర్ రూపొందించారు. యాప్లో చేరిన వారికి అనుమానం రాకుండా మొదట్లో పక్కాగా చెల్లింపులు చేయడంతో పాటు బోనస్ కూడా ఎరగా వేశారనీ, దీంతో నమ్మి చాలామంది డిపాజిట్ చేసినట్లు సమాచారం. యాప్ లో చేరిన వారి నుంచి పెద్దమొత్తంలో డబ్బులు జమ అయ్యేసరికి విత్ డ్రాలు నిలిపివేశారనీ బాధితులు లభోదిబో అంటున్నారు. మోసపోయామని తెలిస్తే పరువు పోతుందని బాధితులు ఎవ్వరు కూడా బయటకు రావడం లేదనీ మండలంలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు.

## కాళేశ్వరంలో మార్మోగిన శివనామస్మరణ

(మొదటి పేజీ తరువాయి..)



త్రివేణి సంగమ జలాలను మంగళ వాయిద్యాలు వేద మంత్రోచనాల ద్వారా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. దైవ దర్శనానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించి నీటిలో దీపాలను వదిలారు. స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి శ్రీ శుభానందా దేవి, పార్వతి అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. ఆలయంలో ఉసిరి చెట్టు వద్ద లక్ష వత్తులు వెలిగించి ప్రదక్షిణలు చేశారు. నందీశ్వరునికి అభిషేకం హారతులు సమర్పించారు. అనంతరం అర్చకులకు దీపారాధన సమర్పించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆదివారం వివిధ పూజలు స్వామివారి లడ్డు ప్రసాదంపై 3,56,000 / రూపాయల ఆదాయం సమకూర్చినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ ప్రాంగణంలో సులోచన కళాక్షేత్రం బృందం వారి కూచిపూడి నృత్యం భక్తులని ఆకట్టుకుంది.

# వానొస్తే చాలు.. ఇక్కడ వాగులన్నీ భయపెడుతున్నాయ్..







**పాపకొల్లు టూ ఎలకలొడ్డు రోడ్ అత్యంత ప్రమాదకరం ..**

**ఒక్కోసారి పెద్దవాగు, గండిరేవుల వరద ఉగ్రరూపం..**

**మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 2:** పూర్వం నుంచి కాలానుగుణంగా వాతావరణ పరిస్థితులు మారుతుంటాయి.. కానీ కొన్నేళ్లుగా కాలాలు కూడా తమ వాస్తవ స్వరూపాలను ఎప్పటికప్పుడు మార్చుకుంటున్నాయి.. ఎప్పుడు వానొస్తదో, ఎండొస్తదో, చలి వస్తదో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. అప్పట్లో వానాకాలంలో గట్టి వాన వస్తేనే వాగులు, వంకల్లో వరద పొంగి పొర్లేది.. గత రెండేళ్ల కాలంగా ఎప్పుడు పడితే అప్పుడే భారీ వర్షం కురుస్తోంది. గతంలో వర్షాకాలంలో ఏడాదికి ఒకటి రెండు సార్లు మాత్రమే పెద్దవాగు, తుమ్మల వాగులకు గట్టిగా వరద వచ్చేది. ఇప్పుడు ఏడాదికి నాలుగైదు సార్లు భారీ వర్షాల కారణంగా వాగులకు వరద ఉగ్రరూపం దాలుస్తోంది. వాగుల పరివాహక ప్రాంతమంతా జలమయం అవుతుంది. దీని కారణంగా మండల పరిధిలోని పాపకొల్లు నుంచి అన్నారుపాడు, గుండ్లరేవు, రాంపురం, ఎలకలొడ్డు వరకు రోడ్డు దాదాపు పది కిలోమీటర్ల మేర అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డు మార్గం మధ్యలో ఉన్న పెద్దవాగు, ఎలకలొడ్డు సమీపంలో ఉన్న గండిరేవు వాగుల వరద ఉగ్రరూపం దాల్చుతుండడంతో మారుమూల పల్లె ప్రజల రాకపోకలకు తీవ్ర సౌకర్యం ఏర్పడుతుంది. గుండ్లరేవు వద్ద పెద్దవాగుపై పాతికేళ్లనాడు నిర్మించిన వంతెన శిథిలదశకు చేరుకుంది. పెదవాగు వరద ఉధృతి కారణంగా ఒక్కోసారి వంతెన కొట్టుకు పోతుందేమోనని ఆ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు. రాంపురం, ఎలకలొడ్డు గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ భూములన్నీ పోలారం చెరువు ప్రాంతంలోనే ఉన్నాయి. రైతులు అందరూ వ్యవసాయ పనులకు వెళ్లాలంటే కచ్చితంగా గండిరేవు వాగును దాటి వెళ్లాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం కురిసినా గుట్టలపై నుంచి వరద పెద్ద శబ్దం చేసుకుంటూ వేగంగా దిగువకు పరవళ్ళు తొక్కుతూ ఉంటుంది. వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు, రైతు కుటుంబాలు, కూలీలు పొలాల్లో ఉన్న సమయంలో భారీ వర్షం కురిస్తే గండిరేవు వాగును దాటలేక, ఇళ్లకు చేరుకోలేక పొలాల్లోనే రాత్రంతా ఉంటూ వాళ్లు పడుతున్న బాధలు వర్ణనాతీతం. ఇటీవల కొద్ది రోజుల క్రితం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పొలంలో ఉన్న రైతులు, కుటుంబ సభ్యులు పిడుగుపాటుకు గురై పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు. అప్పుడు పిడుగుపాటుకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు గండిరేవు వాగును దాటించడానికి నానా కష్టాలు పడ్డారు. అంతకుముందు రెండేళ్ల క్రితం గండిరేవు వాగుకు వరద పోటెత్తడంతో రాత్రి సమయంలో దాదాపు 200 జీవాలు, కాపరులు అటవీ ప్రాంతంలో ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసు కున్న అప్పట్లో పని చేస్తున్న ఎస్ఐ రాణా ప్రతాప్ తన సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో వాగు వద్దకు చేరుకొని జీవాల తోపాటు కాపర్లను వాగు దాటించి కాపాడారు. ఈ ఏడాది వాగు వరద కారణంగా గండిరేవు వాగుపై నిర్మించిన లో లెవెల్ వంతెన పూర్తిగా ధ్వంసం అయింది. అన్నారుపాడు, గుండ్లరేవు గ్రామాల వద్ద పెద్దవాగు ఎలకలొడ్డు సమీపంలోని గండిరేవు వాగుపై వంతెన నిర్మాణాలతో పాటు అస్తవ్యస్తంగా తయారైన తారు రోడ్డుకు కూడా తక్షణమే మరమ్మత్తులు జరిపించేందుకు జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందిస్తాయి





హాజరయ్యారుజగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో గిరీష్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 2025 కార్యక్రమంలో పాల్గొని ట్రోఫీ నీ ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్ , స్వప్న గిరీష్,జలందర్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్,జర్నలిస్ట్ జహీర్,స్పాన్సర్ లు శ్రీచైతన్య కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,రౌతు గంగారెడ్డి,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీరక దారిద్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రనికి అందుబాటులో 10 ఎకరాల్లో నూతన స్టేడియం మంజూరుకు కృషి చేస్తున్న...గిరీష్ సింగ్ విద్యార్థి స్థాయి నుండి తనకు మంచి అనుబంధం.....బ్లూమూన్ క్రికెట్ పోటీలకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మైసమ్మ బోనాల పండుగ

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఇటీవల టాక్సీ జీప్ యూనియన్ సభ్యులు అంతా కలిసి రోడ్డు మైసమ్మ తల్లి మందిరాన్ని నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రోడ్డు మైసమ్మ పూజా కార్యక్రమాల అనంతరం బోనాల పండుగ ఘనంగా నిర్వహించుకోవాలని సభ్యులంతా కలిసి నిర్ణయించుకొని ఆదివారం రోజు డప్పు చప్పుళ్ల మధ్య, కులహాల నడుమన బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన టాక్సీ ,జీపు యూనియన్ సభ్యులు అందరూ పాల్గొని ఆనందోత్సాహాలతో ఆడి పాడారు. రోడ్డు మైసమ్మ తల్లి మమ్మల్ని చల్లగా చూడాలని మొక్కలు చెల్లించుకున్నారు. చూడటానికి చూడముచ్చటగా కన్నుల పండుగగా దావత్ వాళ్ల చప్పుల మధ్యన రాగాలతో పాటలతో మైసమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు.

## శివాచార్య మహాస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తపోధనులు,పరమపూజ్యులు,శ్రీమద్ ఘణలింగ చరపట్టాధ్యక్షులు 108 షట్ స్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి వారిని జగిత్యాల లో దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా స్వామి వారు ఎమ్మెల్యే గారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గుంటి జగదీశ్వర్, మాజీ కౌన్సిలర్లు గుర్రం రాము,రామ్మోహన్ రావు,కోటేశ్వర రావు, వంటిపులి రాము,తదితరులు పాల్గొన్నారు.

## అపి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 20 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు.అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,నాయకులు అడ్వకేట్ శ్రీరాములు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,సత్తి రెడ్డి,శ్రీరామ్ భిక్షపతి,మాజీ కౌన్సిలర్ క్యాదసు నవీన్,చంద్ర మోళి,తిరుపతి గౌడ్,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ కుమారుడు రిసెప్షన్లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎమ్మెల్సీ ఎల్. రమణ కుమారుడి వివాహం అనంతరం రిసెప్షన్ జగిత్యాలలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో నూతన దంపతుల నుఆశీర్వదించారుఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులు సుఖశాంతులతో, ఆనందమయ జీవితాన్ని గడపాలని, ఇద్దరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షి ంచారు.అలాగే కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఈ సన్నివేశం హర్షాతిరేకంగా సాగింది. వివిధ ప్రజాప్రతినిధులు, నేతలు, ప్రముఖులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన ఆటోమొబైల్ మెకానిక్ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణ ఆటోమొబైల్ మెకానిక్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్బర్ హుస్సేన్ , మాజీ అధ్యక్షులు ప్రభాకర్ ,చారి,అజీజ్, శివ, కిషోర్ ,దేవయ్య,ఎండి రజియోద్దీన్, సిహెచ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా అరిగెలా శ్రీకాంత్,

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అరిగెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, క్యాషియర్గా చిత్తారి శంకర్, రైటర్ గా మారిశెట్టి సతీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరిగెల బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శ్రీకాంత్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు చిత్తాని శ్రీనివాస్, మారిశెట్టి లక్ష్మణ్, బండారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన అధ్యక్షులు సత్యనారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ఒకరోజు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన మహాస రాజ్యాధికారం ద్వారానే వెనుకబడిన తరగతుల సంక్షేమం సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు న్యాయవాది, మణికొండ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నవంబర్ 1 శనివారం నాడు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద షెడ్యూల్ (9) ద్వారా 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకై ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణకు, మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, బీసీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏఏ సంతోష్ కుమార్, సామాజిక న్యాయ గ్రా వీ ం ణా బి వృ ద్ధి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యులు,గడేకర్ల (గద్వాల) సత్యనారాయణ, బిల్లకంటి రవికాంత్, సప్పిడి శ్రీనివాస్, ప్రత్యేక ఆహ్వానితులు కొత్తపల్లి శ్రీకాంత్, రాష్ట్ర మున్నూరుకాపు యువక మండలి పూర్వ ప్రధాన కార్యదర్శి కైలాస నాగేష్ తదితరులు సంఘీభావం తెలిపారు. మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ,మాజీ మంత్రివర్యులు గోడిశెల రాజేశం గౌడ్ తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ మాత్రివర్యులు తదితరులు ప్రసంగించారు.



కాటారం వార్త

# స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకస్థాపన

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే సంయుక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ..“గణపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో సుమారు 2 ఎకరాల స్థలం ఉంది. ఇందులో పోలీసు సిబ్బందికి కొత్త క్వార్టర్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీస్ విభాగానికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది,” అని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ.. పోలీసు సిబ్బందికి మౌలిక వసతులు మెరుగుపడటంతో సేవల సామర్థ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, గణపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రావు, ఎస్సై అశోక్, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్య ప్రదర్శన

మహాదేవపూర్, నవంబర్ 2, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో పంచరత్నాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన సులోచన కళాక్షేత్రం 14 మందితో కూడిన కూచిపూడి బృందంతో నాట్య ప్రదర్శన భక్తులని ఆకట్టుకుంది. ఈనాట్య ప్రదర్శనలో కాళేశ్వరం గ్రామానికి చెందిన మాడుగుల సమన్విత శర్మ నాట్యం పలువురిని ఆకట్టుకుంది. మాడుగుల శ్రీకాంత్ శర్మ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## కాపురం చెరువు మత్తడి కి మరమ్మత్తులు

### ఏఎమ్ఆర్ ఆధ్వర్యంలో పనుల

మల్హర్ రావు, నవంబర్ 2, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని మినీ రిజర్వాయర్ గా పిలవబడే కాపురం చెరువు మత్తడి మరమ్మతు పనులను ఆదివారం ప్రారంభించడం జరిగింది. స్థానిక రైతులు చేసిన అభ్యర్థన మేరకు ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు చేపట్టారు. గత కొద్ది రోజుల క్రితం ఆయకట్టు రైతులు ఇందారపు సమ్మయ్య, రాపాక రాజు, ఇందరపు సారయ్య, ఇందరపు గట్టయ్యలు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి మత్తడి మరమ్మతులు చేయాలని వినతి పత్రం సమర్పించారు. రైతుల అభ్యర్థన మేరకు వైస్ ప్రెసిడెంట్ కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మత్తడికి మరమత్తు పనులు చేపట్టారు. దీంతో ఆయకట్టు రైతులు ఏఎమ్మార్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తాడిచెర్ల సొసైటీ చైర్మన్

మల్హర్ రావు, నవంబర్ 02, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి నర్సింగరావు లత దంపతుల కుమారుడు వినయ్ రావు సమత ల రిసెప్షన్ వేడుకలకు తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడువాలపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్య భాధితునికి నాయిని శ్రీనివాస్ పరామర్శ

కాటారం, నవంబర్ 2, ప్రభాతవార్త



కాటారం మండ కేంద్రానికి చెందిన కొండగోర్ల మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం మాజీ ఉపసర్పంచ్నాయిని శ్రీనివాస్ హన్మకొండ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించి త్వరితగతిన కోలుకునేలా చూడాలని ఆసుపత్రి యాజ మాన్యంను కోరారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, పాల్గొన్నారు.

## శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

### యువత అన్ని రంగాల్లో రాణించాలి

### ఘనపూర్ సిఐ కరుణాకర్

రేగొండ నవంబర్ 02 ప్రభాతవార్త :



శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గణపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఈ ఆడియోను ఆవిష్కరించారు. తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి, స్వయంగా ఆలపించారు. వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ యువకులు ఏదో ఒక కలను కలిగి ఉండాలని, యువత అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, యాత్ర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి, రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్, ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు, రొంటాల రఘుపతి, సుంకరి శ్రీధర్, సిరంగి కిరణ్, గంగాధరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భూపాలపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 1990 91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు రిటైర్డ్ హెచ్ ఎండి అక్బర్ సార్, పి జి హెచ్ ఎం. బషీద్, రిటైర్డ్ టీచర్ కుసుమ కోటేశ్వరరావు, సిహెచ్ ప్రభుదాస్, మడికొండ ఆగయ్య టీచర్లు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. మొదటగా మరణించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు రెండు నిమిషాలు మానం పాటించడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ. ప్రతి మనిషికి చదివనేది ఎంతో ముఖ్యమని దీనివలన జ్ఞానం మనిషి ఎదుగుదల ఉన్న స్థానాలని అధిగమించడం జరుగుతుందని అన్నారు. ఎంత పేదవారైనా చదువు వలన ఉన్నత స్థానానికి ఎదగవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి తన తల్లిదండ్రులను గౌరవిస్తూ భక్తిశ్రద్ధలతో వారిని పోషించాలని వారి పట్ల దురుసుగాను అమర్యాద గా ఉండవద్దని అన్నారు. 1990 91 లో అధికారులు, టీచర్లు విద్యార్థుల కృషితో మరియు అప్పటి సర్పంచ్ కాశీమల్లి కృషి ఎంతో ఉండడం వలన జంగేడుకు టెన్త్ పరీక్షల సెంటర్ వచ్చిందని మరియు ఆ సంవత్సరం . 99 శాతం ఉత్తీర్ణత సాధించిందని పరీక్ష సెంటర్ కు కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు వారి వారి అనుభవాలను ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుసుమ చంద్రశేఖర్, ఓదెలు, శ్రీనివాస్, రాఘవేంద్ర భాస్కర్, రాజయ్య, రామయ్య ,అమిత్ ,శంబయ తదితరులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం

భూపాలపల్లి (గణపురం), నవంబర్ 02, ప్రభాతవార్త



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ళు ఆలయ నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, నవంబర్ 2, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపీ భాగ్యలక్ష్మి మహిళా సంగం వారి ఆధ్వర్యంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేటఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా జడ్పీ సీఈఓ, నర్సంపేట ఆర్డీవో, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, గరికపాటి హన్మంత్‌రావు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, బొమ్మెరాబోయిన రమేష్, కున్సత్ నైజాం, కొత్తపల్లి రత్నం, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ బండారు పల్లి శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, రావుల నర్సింహా రెడ్డి, మల్లయ్య ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రామరాపు శిరీష, రాము, నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్, చెన్న కేశవులు, గంధం రాజు, గందం సుధాకర్, మెడిద సంజీవ రెడ్డి, రావుల రాజు, బానోత్ శ్రీధర్, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు సబ్సిడీ సీసీఐ కేంద్రాలకే విక్రయించాలి

**-ఎమ్మెల్యే మాధవరెడ్డి**

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర రావాలంటే సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని విష్వేశ్వర కాటన్ ఇండస్ట్రీలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు అనుకూలమైన కాలం కాలేదని అన్ని పంటలతో పాటు పత్తి పంట కూడా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. పండిన పత్తిని ఎక్కువ ధరకు విక్రయించుకోవాలంటే సీసీఐ కేంద్రాల వద్దనే విక్రయించుకోవాలన్నారు. ఏ గ్రేడ్ పత్తి క్వింటాల్‌కు రూ.8110 ఉన్నందున రైతులు తమ పత్తిని తేమ లేకుండా శుద్ధి చేసి మ్యాశ్చర్ వచ్చేటట్లు చేసుకొని అధిక ధరలకు విక్రయించుకోవాలన్నారు. సీసీఐ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు చేపట్టాలన్నారు. కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ హరీష్‌రెడ్డి, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎస్సీ డిఇ ఏ ఈ సమక్షంలోరోడ్ల పరిశీలన

రాయపర్తి ప్రభాతవార్త నవంబర్ 2



పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు "యశస్విని ఝాన్సీ రెడ్డి" ఆదేశాల మేరకు. మొంథా తుఫాన్ ప్రభావంతో భారీగా కురిసిన వర్షాల వలన రాయపర్తి మండల కేంద్రంలోని గుబ్బడి తండాలో రోడ్లు ధ్వంసం కాగా పిఆర్ అధికారులు ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు,అనంతరం తాత్కాలిక మరమత్తు పనులను చేపించిన.. ఎస్ఈ శంకరయ్య డీఈ గ్యానేశ్వర్ ఏఈ శ్రీప్రియ మండల పార్టీ అధ్యక్షుడు ఈధుల కంటి రవీందర్ రేడ్డి గ పార్టీ సీనియర్ నాయకులు బిళ్ల సుధీర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్ పట్టణ యూత్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ నాయకులు: గారే బిక్షపతి,గుగులోత్ నరేందర్ నాయక్,ఎండీ ఫెరోజ్,రఫిక్,సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**కొలనూరు గ్రామస్తుల నిరసన**

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త;

జిల్లా కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న కొలనూరు చిన్న బోనాల లింకు రోడ్డు నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలని కోలనూరు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. వర్షం పడ్డ ప్రతిసారి రోడ్డంతా బురదతో గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు వెంట కోనరావుపేట మండల ప్రజలు నిత్యం ఎంతోమంది జిల్లా కేంద్రానికి ప్రయాణాలు సాగిస్తుంటారు. పాలకులు, అధికారులు స్పందించి నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. తారు రోడ్డు నిర్మాణంతో రవాణా వ్యవస్థ మెరుగుపడి, జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులకు దూర భారం తగ్గుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి వెంటనే తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ జలగం అరవింద్ రావు, బొడ్డు స్వామి మెరుగు ప్రశాంత్, మెరుగు శ్రీనివాస్, పండిత్, కరుణాకర్ లు ఉన్నారు.

## గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

**కలెక్టర్ స్నేహ శబరీష్**

ప్రభాతవార్త సుబేదారి:



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి. అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షి ంచారు.

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**సామాజికవేత్త సింగం ప్రసాద్**

కొనరావుపేట ప్రభాతవార్త

యువత అన్ని రంగాల్లో ముందుండాలని సామాజికవేత్త సింగం ప్రసాద్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. యువత మాదకద్రవ్యాలు మరియు మద్యం వంటి చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే యువత సక్రమ దిశలో ముందుకు సాగాలి. విద్య, వ్యాపారం, క్రీడల వంటి రంగాల్లో దృష్టి పెట్టి, స్పష్టమైన లక్ష్యాలతో కృషి చేస్తే మాత్రమే విజయాన్ని సాధించగలరు ప్రతి యువకుడు మంచి ఆలోచనలతో, ప్రణాళికాబద్ధంగా జీవనం కొన సాగించి కుటుంబం, గ్రామం, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు



## అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నల్లబెల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త



అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం రోజున నల్లబెల్లి మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసినమెంత వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చారని, వ్యవసాయ అధికారులను వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంట వరి పంట పొలాలను వద్దకెళ్లి సర్వే చేసి అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారనానరు. రాజకీయాల కతీతంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎమ్మెల్యే మాధవ రెడ్డి సహకారంతో నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వైనాల పవన్, నందిగామ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిలి మోహన్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రభాతవార్త**

సుబేదారి,ప్రభాతవార్త

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (03/11/2025) రోజున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు, నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నాటి ప్రజావాణి రద్దు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రకటనలో వెల్లడించారు.

# తిప్పర్తిలో జనాభా గణన 2027 శిక్షణ కార్యక్రమం: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త**





జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలం లో నిర్వహించనున్న 2027 జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతంలో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాంతంలో నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండలం, గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి.ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు, 6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వ హిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ముందస్తు




జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి 15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యు మరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్ లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగు తుంది. అనంతరం ఈనెల 15 నుండి 30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. తహసీల్దార్ రామకృష్ణ. ల్ఫ్రి ద్రోణార్జున. సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కిసాన్ సేల్

## మండల అధ్యక్షుడు పల్లపు వెంకన్న



**తిప్పర్తి నవంబర్ 2 ప్రభాతవార్త** రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ అధ్యక్షులు పల్లపు వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వర్షాలకు దాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసినవి గత నాలుగు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారంగా కొనుగోలు కేంద్రాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకిసాన్ సేల్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి . జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి తో కలిసి నల్గొండ పర్యటనతో పాటు తిప్పర్తి మండలం లో కూడా పర్యటిస్తారని. రైతు సమస్యలు పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు

# వైభవంగా తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజ



**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ లక్షీ ్మనారాయణ స్వామి దేవస్థానంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, రామడుగు అశ్విన్ శర్మ ఆధ్వర్యంలో తులసి కళ్యాణం, కార్తీక దామోదర పూజలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది కార్యక్రమంలో కొంపెల్లి లక్ష ్మయ్య మంగమ్మ దంపతులు, కడవేరు కృష్ణవేణి, గుడిపాటి పద్మ ఇల్లెందుల సంధ్యా, ఇల్లందుల మణెమ్మ, కొత్త శోభ, మీలా పావని, రెడ్డిపల్లి వెంకటమ్మ, సైదమ్మ, దోరెపల్లి పద్మ, సుంకర బోయిన యాదమ్మ, శోభ, గుండు రూప, పోగుల పూలమ్మ, రాపోలు లక్షి ్మ, చేగోని లక్షి ్మ, వెంకటమ్మ, రాజ్యలక్షి ్మ, శ్రీరామ సంధ్య, ఆలయ కమిటీ సభ్యులు రెడ్డిపల్లి మనోహర్ కోమటి భాస్కర్ వోరుగంటి రమేష్ ఉన్నారు.

# పిన్నపురెడ్డి ధర్మారెడ్డి మృతికి మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ నివాళులు

**కట్టంగూర్,నవంబర్ 2, ప్రభాతవార్త,**



మండలంలోని కలిమెర గ్రామానికి చెందిన కలిమేర మాజీ సర్పంచ్ పిన్నపు రెడ్డి నర్సిరెడ్డి తండ్రి పిన్నపురెడ్డి ధర్మారెడ్డి దశ దినకర్మ కార్య క్రమానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ హాజరై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీరెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, మాజీ సర్పంచ్ బోడ సరిత యాదగిరి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# స్థానికులకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త:** పరిశ్రమలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ పరిశ్రమను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ లతో కలిసి ఆయన ఆదివారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పరిశ్రమలోని యంత్రాలకు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటు కావడం శుభపరిణా మమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించబడితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థికాభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ఫాబెక్స్ వంటి సంస్థలు ముందుకు రావడం హర్ష ణీయమని, ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. పరిశ్రమ యాజమాన్యం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పరిశ్రమ విజయవంతంగా అభివృద్ధి చెంది మరిన్ని ఉపాధి అవకాశాలు సృష్టించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి జ్ఞాపికను బహు కరించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిర్వాహకులు బోడేపూడి అప్పారావు, చావ మాధవరావు, వేణుమాధవన్, రమణరాజు, సాయి, నిఖిల్, ఎమ్మెల్యే వేముల తనయుడు వేముల విపుల్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, అంతటి నర్సింహా గౌడ్, మారగోని ఆంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్, జినుకల లింగస్వామి పాల్గొన్నారు.

# సకల ఆత్మల స్మరణ పండుగ

**కట్టంగూర్, నవంబర్ 2, ప్రభాతవార్త ,**



ప్రపంచ క్రైస్తవులందరు మరణించినవారి ఆత్మలు పరలోకం చేరాలని వారి సమాధుల దగ్గర ప్రతి ఏడాది నవంబర్ 2 వ తారీకున సమావేశమై ప్రార్ధనలు నిర్వహించడం సాంప్రదాయం. అందులో భాగంగా వివిధ ప్రాంతాలలో స్థిరపడిన చిన్నపురి గ్రామస్థులందరు వారి గ్రామానికి చేరుకుని వారి పూర్వీకుల సమాధుల వద్ద క్రొవ్వొతులు పూలమాలలు సమర్పించి భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు నిర్వహించారు. విచారణ గురువులు ఫాదర్ కాల్వ లీనో ఆధ్వర్యంలో గ్రామస్తులంతా గత వారం రోజులుగా సమాధుల ఆవరణ శుభ్రపరచి పండుగకు సిద్ధం చేశారు. గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్ధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంక ప్రవీణ్, ప్రసాద్, ఆంథోనీ కామినేని అలెగ్జాండర్, శాంసన్, ప్రవీణ్, మరయ్య,రాయప్ప సుధాకర్, భాస్కర్, ప్రణయ్, శ్యామ్ విజయ్, బాలరాజు, సుధీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని సేవారత్న పురస్కారం అందుకున్న బత్తుల మల్లేష్ గౌడ్

**చిట్యాల రూరల్, నవంబర్ 02, ప్రభాతవార్త :**

సామాజిక రంగాల్లో స్వచ్ఛంద సేవలు అందిస్తున్నందుకు గానూ నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు బత్తుల మల్లేష్ గౌడ్ కు విశ్వజనని ఫౌండేషన్ సేవారత్న పురస్కారం 2025కు ఎంపిక చేశారు. ఈ పురస్కారాన్ని శనివారం విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్, సినీనటుడు, మాజీ మంత్రి బాబుమోహన్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కాల్వ సుజాత, ఫౌండేషన్ చైర్మన్, బొగ్గారపు బ్రహ్మానందంల చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆర్థికంగా అండగా నిలవడం, యువతను ప్రోత్సహించడం వంటి ఎన్నో సేవలను గుర్తించి పురస్కారం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈపురస్కారంతో నాబాధ్యత మరింత పెరిగిందన్నారు. పురస్కారంకు ఎంపిక చేసిన ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఒక ఊరు రెండుముక్కలాయెను..?

### పెద్దమనుషుల పంతంతో బలైంది ఎవరు? అభివృద్ధిలో ఉండవలసిన, గ్రామం అడుగంటి పోయింది?. ఫలితం లేదు గాని, పరిస్థితులు శూన్యం?

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కూర్చొని మాట్లాడు కుంటే సమస్యకు పరిష్కారం దొరుకు తుంది. పంతాలకు పోతే సమస్యలు పరిష్కారం కావు. పంతాల వలన ఈ గ్రామంలో అభివృద్ధి కుంటపడింది. పసర నాగారం గ్రామపంచాయతీ పరిధిలో (14 ) వార్డులు ఉన్నాయి. పసర నాగారం రాంపూర్ అని గ్రామంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులు, మేమే పెద్ద మనుషులమని, గ్రామాన్ని అభివృద్ధి బాటలు వేస్తామని, వారి స్వలంబాల కోసం ఇష్టానుసారంగా అటు ఇటు ప్రజలను వేరు చేయడం జరిగింది. పసర నాగారం ప్రజలకు రాంపూర్ లో పొలాలు ఉన్నాయి. రాంపూర్ నివాసులకు పసర, కన్నాయిగూడెం లో కూడా పొలాలు ఉన్నాయి. ప్రతిరోజు ఇటు వారు అటు, అటువారి ఇటు పొలాల దగ్గరికి వెళ్ళవలసిందే,!!! ఎప్పుడైతే గ్రామంలో రాంపూర్ బొడ్రాయి అనే నిదానం రావడంతో, అక్కడ నుంచి విభేదాలు వచ్చాయి. గల్లీలో ఉన్న చిన్నాచితక పంచాయతీలు గ్రామపంచాయతీ స్థాయికి చేరిన, క్రమంలో పసర నాగారం పెద్ద మనుషులు, రాంపూర్ అని పెద్ద మనుషుల మని, ప్రతి విషయం చర్చించుకోవడంలో ,ప్రతి చిన్నదాన్ని కూడా వెలుగులోకి తేవాలని, ఇరువర్గాల పెద్దమనుషులు రాజీ ఒప్పందం కుదుర్చేది లేదని, ఎవరి వాదనలు వారివే, విఫలం కావడంతో, అక్కడి నుంచి మొదలుకొని జిల్లా కేంద్రానికి చేరాయి. గ్రామ ప్రజలు దేవాలయాలకు పోచమ్మ పండుగ, ఆంజనేయ స్వామి, రామాలయం, దసరా జమ్మికి ఏటు వెళ్లాలో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారు.

**రాంపూర్ గ్రామపంచాయతీ అవుతుందా!!! లేదా?**

రాంపూర్ గ్రామపంచాయతీ అని గత రెండు సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ అవుతుందని ఆలోచన రాంపూర్ ప్రజలలో ఇంకా ఆశలే ఉన్నాయి. రాంపూర్ గ్రామపంచాయతీ అని10, 11, 12, వార్డులలో గత రెండు సంవత్సరాల క్రితం బొడ్రాయి, గ్రామపంచాయతీ



పేరు మీద భారీ విరాళాలు సేకరించారని, ప్రజలలో భారీగా చర్చ నడుస్తుంది. ఈ క్రమంలో గ్రామపంచాయతీ అవుతుందా!!! లేదా అనే? ఆలోచనలో డైనమాలు ప్రజలు ఉన్నారు. పసర నాగారం గ్రామంలో గతంలో ఏ ఎన్నికలు జరిగినా, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండేవారు. ఎన్నికలు జరిగిన రోజే నాది ఆ పార్టీ, నీది ఈ పార్టీ అని ఆ పూటకు మాత్రమే పరిమిత మైపోయేది. తర్వాత రోజు నుంచి సోదర భావంతో కలిసి మెలిసి గ్రామంలో మెదులుతూ ఉండేవారు. ఏ పార్టీ గెలిచినా ఆనాడు ఎవరైనా గ్రామ అభివృద్ధి బాటలకే చూసేవారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సమయం ఆసన్నమైనది. ముందస్తుగా జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహిస్తే1, 2, ఎంపీటీసీల ఓట్లుపసర, రాంపూర్ కలిపి ఓట్లు ఉన్నాయి. ఈ క్రమంలో 1995 నుండి ఎంపిటిసి( 2)లో రాంపూర్ సంబంధించిన వ్యక్తులే పదవులను నేటి వరకు అనుభవించారు. ఈ క్రమంలో ఈసారి జెడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో ఏ విధంగా ఓట్లు అడుగుతారని ప్రజలలో చర్చ నడుస్తుంది. ఈ నేపథ్యంలోపసర రాంపూర్ కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామంలో ఉన్న ప్రతి కులం నుంచి 65 సంవత్సరాల పై ఉన్న, గ్రామం గురించి అన్ని విధాలుగా తెలిసిన పెద్ద మనుషులు 2010 వ సంవత్సరం వరకు గ్రామంలో ఎలాంటి సమస్య లున్న వాటిని వెంటనే పరిష్కారం చేసేవాళ్లం. కానీ ఈ రోజులలో ఎవరికి వారే వారి స్వార్థం కోసం, స్వార్థ రాజకీయాలు చేసుకుంటూ గ్రామ అభివృద్ధిని కుంటుపడేలా చేసిందని అంటున్నారు. పసర రాంపూర్ అనే, ఆయా రాజకీయ పార్టీలలో పదవులు అనుభవించిన వారే, గ్రామంలో విభేదాలకు దారితీస్తున్నారని, గ్రామ ప్రజలు చర్చించుకోవడం జరిగింది. కానీ ఈసారి ఎన్నికలు నేపథ్యంలో పరిస్థితులు తారాస్థాయికి చేరే విధంగా ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని పసర రాంపూర్ అనే విభేదం లేకుండా గతంలో ఉన్నట్టు ఇదివరులాగే, ఐక్యమత్యంతో ఉంటే బాగుంటుందని, స్థానిక ఎన్నికలలో ఎవరు గెలిచినా, గ్రామ అభివృద్ధి లో భాగంగా కృషి చేస్తే, గ్రామం బాగుంటుందని, అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు అంటున్నారు.

## మల్లూరు ఆలయంలో కార్తీక మాసం పూజలు

మంగపేట నవంబర్ 2, ప్రభాతవార్త.



ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల ప్రకారం కార్తీకమాసం సందర్భంగా మంగపేట మండలంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ హేమాచల



లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం, మల్లూరు లో కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ఆదివారం మహిళలకు వాయినం జాకెట్ ముక్కలు, తమలపాకు, పోక, ఖర్జురా, గాజులు ప్రమీదలు, ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్. మహేష్ ఆలయ అర్చకసిబ్బంది పాల్గొన్నారు.



## నేడే శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

### ఆలయంలో కొనసాగిన పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ సాయిరామ ఆలయంలో ఆలయ ఉపాలయాలుగా నిర్మించే శ్రీ దత్తాత్రేయ స్వామి, లలితాంబిక, శ్రీ సత్య నారాయణ స్వామి ఆలయాల నిర్మాణాలకు సోమవారం తెల్లవారుజామున భూమి పూజ జరగనుంది. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో శుద్ధి కోసం గణపతి పూజ, పుణ్యాహవాచనము, ఉదకశాంతి, నవగ్రహ, వాస్తు, బ్రహ్మ కలశ స్థాపన.. ఆవాహిత మంటప హోమం, అఘోర మంత్ర హోమం, స్థాపిత యంత్రాలకు అభిషేకం, పూర్ణాహుతి చేపట్టినట్లు అర్చకులు శివపురం వినయ్ శర్మ, రమేష్ శర్మలు తెలిపారు. సోమవారం ఉదయం 3.24 నిమిషములకు శంకుస్థాపన సుముహూర్తం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ బాలె నర్సయ్య, డైరెక్టర్లు గడ్డం కిరణ్, నిమ్మల శ్రీనివాస్, నేమూరి భూమయ్య, రాచకొండ దేవరాజం, పెంట అరవింద్, కోటగిరి నాగభూషణం, అల్లె సదాశివ్, చిలువేరి విద్యాసాగర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. కోరుట్ల ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణరావు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, చిట్టిబాబు, డబ్బా రాజేష్, ఆలయ ఈవో, కమిటీ నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నేలకొరిగిన వరి పంటను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాడ కృష్ణారావు ఈరోజు పరిశీలించారు కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో పర్యటించి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలోని ముత్యంపేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం జరిగిందని, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నడుస్తున్న చక్కెర కర్మాగారండి మూసివేసిందన్నారు. దానివల్ల రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో వరి పంటనే పండిస్తున్నారని, చక్కెర కర్మాగారం మూసి వేయకుండా ఉంటే ఈరోజు రైతులకు ఈ అకాల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లేదు కాదని, పంట మార్పిడి ద్వారా చెరుకు నాటి రైతులు అత్యధిక లాభం పొందే వారని అన్నారు స్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే రైతుల పట్ల మొసలి కన్నీరు కార్చు రన్నారన్నారు. అధికారంలో ఉన్న సమయంలో రైతులను దుర్భాషలాడారని అన్నారు. రైతులపై కేసులు పెట్టించిన ఘనత కల్వకుంట్ల కుటుంబాదని జవ్వాడి కృష్ణారావు తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకుంటుంద,ని తడిసి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారని అన్నారు. పర్యటనలో కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపల్లి సత్యనారాయణ రావు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, యతి రాజం నరసయ్య, కాంగ్రెస్ నాయకులు అంత డపు లు నరసయ్య, కొత్తపెల్లి రాజారెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హసన్ పర్తి పెద్దమ్మతల్లి బ్రహ్మోత్సవాలు అద్భుతం

.ఎంపీ డాక్టర్ కడియం

.హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాత వార్త.



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల కులదైవమైన పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణం, వారు నిర్వహించుకునే బ్రహ్మోత్సవాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య అన్నారు.మండల కేంద్రంలో ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్న పెద్దమ్మ తల్లి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం పాల్గొన్న కావ్య ముదిరాజ్ కులస్తుల ఐక్యతను, వారి భక్తి భావాలను చూసి ఎంతో సంబరపడ్డారు. హసన్ పర్తి ముదిరాజ్ స్త్రీ లతోపాటు డివిజన్లోని అన్ని కులాల స్త్రీలు పెద్దమ్మ తల్లిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం చూస్తే ఒకరి కులదేవతను అన్ని కులాల ప్రజలు ఆదరించడం గొప్ప ఐక్యతను చాటుతుందని పేర్కొన్నారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు ప్రజల మధ్య ఐక్యతను నెలకొల్పి మానవత్వాన్ని చాటుకుంటుందని ఆమె గుర్తు చేశారు. ఆలయం ఎంతో అందంగా నిర్మించడంతోపాటు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని ఆమె ఆనందాన్ని వ్యక్తపరిచారు.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు పెద్దమ్మ నరసింహ రాములు మాట్లాడుతూదేవాలయాలు హిందువులకు శాంతి , విశ్వాసానికి చిహ్నం కార్తిక మాసంలో జరిగే అత్యంత పవిత్ర గల ఉత్సవాలుగా ప్రజలు భావిస్తారని, గత 5 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా ముదిరాజ్ సంఘం కులదైవమైన పెద్దమ్మ తల్లికి కళ్యాణం జరిపించి బోనాలతో ఊరేగించి కులదైవంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో. ఆరోగ్యాలతో ఉండాలని . ఈ దేవాలయాలము పూజలు, నైవేద్యాలు సమర్పించడానికి వచ్చే ప్రజలకు సందర్శకులకు నిత్య తెరిచి ఉంటాయని వారు తెలిపారు. ఎంపీ కడియం కావ్య ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని ముదిరాజ్ కులస్తులు కోరికని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుజన్ను రవీందర్. పుల్ల రవీందర్. ఎల్వని వెంకటేశ్వర్లు. వీసం సురేందర్ రెడ్డి, వేల్పుల సంపత్ యాదవ్. గొరె కిరణ్ కుమార్. బిగుళ్ల సురేష్. పల్లెపు అనుష, వేల్పుల సాంబయ్య వల్లాల గంగాధర్, గరిగే రాజు. ఆకుతోట రాజేందర్. సతీష్, ముదిరాజ్ కు

## విహారయాత్రకు వరంగల్ 2 డిపో నుండి స్పెషల్ బస్సు

వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్

నవంబర్ 2, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్



:తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ఆదేశాల ప్రకారం విహార యాత్ర ప్రయాణికుల కోసం వరంగల్ 2 డిపో నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజ్ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ టూర్ ప్యాకేజీ లో భాగంగా ది. 09. 11. 2025 ఆదివారం రామప్ప, మల్లూరు, బోగత జలపాతం, మేడారం తదితర ప్రాంతాలకు ఎక్స్ ప్రెస్ బస్సు ద్వారా హన్మకొండ బస్టాండ్ నుండి ఉదయం 5 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు హనుమకొండ చేరుకుంటుందని డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఒక్కొక్కరికి సంధర్భనకు 600 రూపాయలు, అలాగే హాఫ్ టికెట్ 400 రూపాయలుగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. యాత్రకు వెళ్ళే ప్రయాణికులు తమ తమ కుటుంబ సభ్యులతో, బంధుమిత్రులతో ఒకరోజు ఆనందంగా గడపడానికి ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సలహాలు సంప్రదింపులు సూచనల కొరకు అలాగే వారి సీటు రిజర్వేషన్ కొరకు 9959226048, 98668 32734 నెంబర్ కు కాల్ చేసి సంప్రదించవలసిందిగా వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండలో తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను పంపాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100 కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహ నీటిలో చిక్కుకుపోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్.డి.ఆర్.ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే, అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు.హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని రకాల సహాయక చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యార్థుల ను మోసం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి,ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

బిక్షటమండ శ్రీకాంత్ శీనీ, హనుమకొండ జిల్లా కార్యదర్శి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ లు అన్నారు. ఆదివారం రోజున హనుమకొండ నగరంలోని జులైవాడలో ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క మొండి వైఖరిని నిరసిస్తూ బిక్షటన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పిజి కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరి సాయి, అభిషేక్, అనుపు కుమార్, పవన్ కుమార్, సూరజ్ రాహుల్, రణదీప్, అరుణ్, కుమార్ శేఖర్ పాల్గొన్నారు.






## ఎర్రగట్టుగుట్ట పద్మశాలి సంఘం కమిటీ ఎన్నిక

హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టుగుట్ట ప్రాంత పద్మశాలి కులస్తులు ఎర్రగట్టు గుట్ట ఆవరణంలో ఆదివారం సమావేశం ఏర్పరచుకొని పద్మశాలి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు విడపు ప్రతాప్ తెలిపాడు. అధ్యక్షుడిగా మాటేటి రవీందర్, కార్యదర్శి పాశికంటి నరేందర్, కోశాధికారి కనుకుంట్ల సతీష్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపాడు. కమిటీ డైరెక్టర్స్ గా మేకం రంజిత్ కుమార్, ఇప్పకాయల మనోహర్, కడారి రమేష్, దాసరి శ్రీనివాస్, మోతె కృష్ణమూర్తి లను కమిటీ సభ్యులుగా నియమించినట్లు ప్రతాప్ తెలిపాడు . ఈ సందర్భంగా నూతన కమిటీగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపినారు.

## గోపాల్ పూర్ ఊర చెరువు కట్టకు మరమ్మతులు పూర్తి

నవంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హనుమకొండ గోపాల్ పూర్ ఊర చెరువులోనికి ఎగువ ప్రాంతం నుండి భారీగా వరద నీరు చేరడంతో చెరువుకట్ట తెగిపోయి కింద ఉన్న కాలనీలు నీట మునగగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. మరమ్మతు పనులు అన్ని ఆదివారంతో పూర్తయ్యాయి.అక్టోబర్ 29వ తేదీన తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షంతో ఎగువ ప్రాంతాల నుండి గోపాల్ పూర్ ఊర చెరువు సామర్థ్యానికి మించి వరద నీరు చేరడంతో చెరువు కట్ట తెగింది. దీంతో వివేక్ నగర్, అమరావతి నగర్, సమ్మయ్య నగర్, ఇతర కాలనీలు ముంపునకు గురయ్యాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాగునీటిపారుదల శాఖ అధికారులు తెగిన చెరువు కట్టను మట్టి, ఇసుక బస్తాలతో పూడ్చి వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఆదివారం సాగునీటి పారుదల శాఖ అధికారులు ఊర చెరువు కట్ట కి సంబంధించి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట మరమ్మత్తు, పునరుద్ధరణ చర్యలను సాగునీటి పారుదల శాఖ అధికారులు డిఈఈ కిరణ్ కుమార్, డిఈ హర్షవర్ధన్, ఏఈ నజ్మా ఖానం క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యే వరకు పర్యవేక్షి ంచారు.

## పద్మావతి కాలనీలో వ్యక్తుల హల్ చల్భయభ్రాంతులకు గురైన కాలనీవాసులు

హసన్ పర్తి, నవంబర్ 2, ప్రభాతవార్త

.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ పద్మావతి కాలనీ లో శనివారం అర్ధరాత్రి కొంతమంది వ్యక్తులు మద్యం సేవించి ఓ వ్యక్తి ఇంటి పైకి వెళ్లి హల్ చల్ చేసినట్లు సోషల్ మీడియాలో వీడియోలు సంచరిస్తున్నాయి. ఓ వ్యక్తిని టార్గెట్ చేసి నంది శ్రీనివాస్, మూలా దేవేందర్ గౌడ్ లతోపాటు మరికొంతమంది వ్యక్తులు నానా బూతులు తిడుతూ ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేసినట్లు వారు తెలిపారు. భయానికి గురైన కాలనీ వాసులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అక్కడ ఉన్న నంది శ్రీనివాస్, దేవేందర్ లను అక్కడ నుంచి పంపించారు. ఇలా అర్ధరాత్రి కాలనీలో భయాన్ని కలిగిస్తున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని మరోసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కఠినంగా వ్యవహరించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# వరద ప్రాంతాల్లో అత్యవసర సేవలు అందించాలి

**ఉమ్మడి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా ఎ.అప్పయ్య**

**వరంగల్ సిటీ నవంబర్ 2 ప్రభాతవార్త**



వరద ప్రభావిత ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండా వారం రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ డి .రవీంద్ర నాయక్ ఆదేశించారు. ఆదివారం హనుమకొండ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ ఏ అప్పయ్య డాక్టర్ బి సాంబశివరావు లతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.బృందావన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, వరంగల్ లో సందర్శించి నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎం.జి.ఎం వైద్యాధికారి డాక్టర్ అర్చన ను గత మూడు రోజులుగా వారి పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాలు , నిర్వహిస్తున్న వైద్య శిబిరములు క్యాంపులకు చికిత్స నిమిత్తం ఎలాంటి సమస్యలతో వస్తున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలుషిత నీరు ఆహార పదార్థాల ద్వారా డయేరియా, డీసెంట్రీ వంటి వ్యాధులు రాకుండా వారికి త్రాగునీరు తినే ఆహార పదార్థాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలన్నారు. నీటి నిల్వలతో లార్వా, దోమల ద్వారా వ్యాధులు సోకకుండా కార్పొరేషన్ సిబ్బందితో పనిచేస్తూ యాంటీ లార్వా నివారణ చర్యలు అలాగే ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు , టీబీ నియంత్రణ అధికారి డా. హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డా. ఇక్త దార్ అహ్మద్, డా.జ్ఞానేశ్వర్, డా.మంజుల, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య , డాక్టర్ మోహన్ సింగ్,డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఉదయరాజ్, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ వాత... రైతన్నగోస

**తడిసిముద్దయిన వరి ధాన్యం**

**నేలకొరిగిన కూరగాయ పంట**

**రైతన్నకు సహాయం అందేనా...!**

**భీమదేవరపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త:**









తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కుదిపేసిన మెంతా తుఫాను రైతన్నకు వాతగా మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక వర్షపాతం నమోదైన బీమదేవరపల్లిమండలంలో రైతాంగాన్ని అతలాకుతలం చేసి రైతు గోసకు కారణమైంది. మండల పరిధిలోని గ్రామాలలో కోతకు వచ్చిన వరి పంట నేలకొరిగి నీటిలో మునిగి , కోసిన వరి ధాన్యం తడిసి నీటిలోముద్దయి రైతును దుఃఖసాగరంలో ముంచింది. వ్యవసాయ అధికారుల సర్వే ప్రకారం 7000 ఎకరాలకు పైచిలుకే వరి ధాన్యం నాశనం అయ్యిందని తెలుపుతున్నారు. కూరగాయ వంటలైనా టమాటా ,వంకాయ ,గుమ్మడి, నీట మునిగి రైతును కోలుకోలేని దెబ్బ తీసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని తెలంగాణ రైతంగానికి నష్టపరిహారం చెల్లించి సహకరించాలని రైతన్నలు కోరుకుంటున్నారు. మండలంలోని బుల్లోడు పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోనెల సంపత్ సంబంధించిన 250 బస్తాల వరి ధాన్యం నీటిలో మునిగి వరదలో కొట్టుకొని పోవడం వల్లతీవ్ర నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాలకు కూరగాయలను నిత్యం అందిస్తూ రోజుకు 20 మంది కూలీలకు ఉపాధి కల్పిస్తూ ఆసరాగా నిలిచిన ఉషా కోయిల ప్రకాష్ వంగ, టమాటా ,గుమ్మడి, మునిగే, బీరకాయ, పది ఎకరాల కౌలు భూమిలో కూరగాయలు పంట పండిస్తూ ఉండగా తుఫాన్ దాటికి 15 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారాన్ని రైతన్నలకు త్వరితగతిన అందించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు

# వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం

**కమిషనర్‌తో కలిసి నగరంలో క్షేత్ర స్థాయిలో పర్యటన**

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ నవంబర్ 2 ప్రభాతవార్త**



వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తామని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. ఆదివారం వరంగల్ పరిధిలో వరద ప్రభావానికి గురైన ఎన్టీఆర్ కాలనీ రామన్నపేట సంతోషిమాత కాలనీ ఫేజ్ 1 ,ఫేజ్ 2 గంగ పుత్ర కాలనీ ప్రాంతాలలో పాటు డి ఆర్ నగర్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతాలలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన గృహాలను గుర్తించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని భారీ వర్షాల వల్ల ఏర్పడిన బురదతో పాటు చెత్త చెదారం వేగవంతంగా తొలగించాలని సూచించారు. వార్డు ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి అంచనా వేసి వాస్తవ సమాచారాన్ని అందజేయాలని అన్నారు. వరంగల్ ప్రాంతంలో 5 జేసిబిలు హన్మకొండ ప్రాంతంలో 6 జేసీబీలు, ట్రాక్టర్ ల సహాయంతో వరదతో ఏర్పడిన బురదను తొలగించడం జరుగుతుందని అన్నారు. హన్మకొండ ప్రాంతంలోని ప్రగతి నగర్ వివేక నగర్ కాలనీ ప్రాంతాల్లో వరద ప్రభావంతో ఏర్పడ్డ బురద వ్యర్థాలను తొలగించడానికి 3 జేసిబి లు హిటాచీ యంత్రాలను వినియోగించి ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తొలగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్క్‌ను సందర్శించిన కలెక్టర్

**వరంగల్/గీసుగొండ నవంబర్ 2 ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద నాలాను, రాళ్ళమాటు చెరువు మత్తడిని పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను, వర్షపు నీరు నిల్వలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాళ్ల మాదు చెరువు, పార్కు కు పై భాగంలో బొల్లి కుంట, సంగెం గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్ లో చేరినట్టు అధికారులు వివరించారు. పరిశ్రమల కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా నాలా రిటెనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సంగెం మండలానికి వెళ్లే రహదారిలో కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

**నెక్కొండ, నబంబర్ 2, ప్రభాతవార్త**

నెక్కొండలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని నెక్కొండ మండల కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ నెక్కొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం విద్యరంగ, సామాజిక, ఆర్థిక సమస్యలపై ఉద్యమిస్తూ దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు నవంబర్ 03, 04 తేదీలలో నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో దేశ, రాష్ట్ర రాజకీయాలపై, శాస్త్రీయ ఆలోచనపై విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలు, సహళ్ళ పై చర్చించి భవిష్యత్ లో చేపట్టబోయే పోరాటాల కార్యచరణ రూపొందించడం కోసం ఈ క్లాస్ లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ గత ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు ఆర్థిక, ఆర్థిక సహకారాన్ని అందించి వెన్నుదండగా నిలిచి విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర విద్యామహాసభల వేదిక జనగామ

**-పరిష్కారానికి నోచుకోని ఉపాధ్యాయుల సమస్యలు**

**- ఓపికకూ ఓ హద్దు ఉంటుంది**

**- రాష్ట్ర అధ్యక్షులు చావా రవి**




**జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను చర్చించడానికి నూతనముగా విద్యారంగంలో వస్తున్న మార్పులను దిశగా ఉపాధ్యాయులను కార్యోన్ముఖులను చేయడానికి రాష్ట్ర విద్యా మహాసభలు ఉపయోగపడతాయని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చావా రవి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని, పీఆర్‌సీ అమలు, 5పెండింగ్ డీఏలు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావలసిన ప్రయోజనాలు రావడం లేదని, ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినా అప్పుడు ఇప్పుడంటూ దాటవేస్తున్నారని, ఓపికకు కూడా ఓ హద్దు ఉంటుందన్నారు. జీఓ 317 బాధితులకు శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. విద్యారంగ విషయాల మీద చర్చించడానికి డిసెంబర్ 28, 29తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యామహాసభలు, రాష్ట్ర కమిటీ సమావేశాలు నిర్వహించనున్నామని, మంత్రులు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, అధికారులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్‌జీఓలపాత్ర పెరిగిపోతోందని, పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, కొన్ని గురుకులాల మీద దృష్టి పెట్టి మొత్తం విద్యారంగం బాగు పడిపోయిందని ప్రచారం చేయడం సరికాదని, విద్యారంగంపై బడ్జెట్ పెంపుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడూరి వెంకటేష్, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు విద్యాదేవి, సదానందం, సుధాకర్ , జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు కృష్ణ, శ్రీహరి, సుధీర్‌రెడ్డి, కృష్ణ మూర్తి, వెంకటేశ్వర్లు, నీలకంఠం, వసంత్ నాయక్, నారా శ్రీనివాస్, బాలకృష్ణ, మోహన్ రావు, సైదాబాబుతోపాటు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**నర్మెట, నవంబరు 2 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మేరీలమ్మకు సిఎంఆర్ఎస్ చెక్కును మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పంపిణీ చేశారు. నర్మెట మండల మాజీ జడ్పీటీసీ గాదె మోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమైన నాయకుడిగా కొనసాగారని, ఆయన సతీమణి మేరీలమ్మకు సీఎం రేవంత్ రెడ్డి సహాయ నిధి కింద లక్ష డెబ్బైఐదు వేల రూపాయల విలువైన చెక్కును అందజేసినట్లు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గంగం నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, నాయకులు నర్సిరెడ్డి, బుచ్చిరెడ్డి, వలబోజు శ్రీనివాస్, శ్రీను, రామకృష్ణ, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి మార్గాలు సూచించడం మనకర్తవ్యం

**-బీజేపీ కార్యవర్గ సమావేశంలో నాయకులు**

**జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :**



ప్రజల సమస్యలను సమీపంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను సూచించడం మన కర్తవ్యమని బీజేపీ నాయకులు అన్నారు. జనగామ పట్టణంలో పార్టీ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రజా సమస్యలు, రాబోయే మున్సిపల్‌ఎన్నికల ప్రణాళికలపై భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు దశమంతరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ పట్టణంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను సమీపంగా తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించడం మన కర్తవ్యమన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరేయడానికి ప్రతి బూత్‌స్థాయి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా నాయకులు పవన్ శర్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి తోకల హరీష్, పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్, కాసుల శీను, నాయకులు ఆకుల క్రాంతి, ఉల్లెగుల రాజు, రఫ్తార్ సింగ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## 4న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**నర్మెట, నవంబరు 2 ప్రభాతవార్త :**



ఈనెల 4న మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా నాయకుడు ప్రజ్ఞాపురం నరసింహులు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత నెల 29న తూఫాన్ వలన కురిసిన భారీవర్షాలకు పత్తి, వరి, మొక్కజొన్న పంటలు భారీగా నష్టం వాటిల్లింది. కాగా, మండలంలోని రైతులు అందరూ ఈ నెల 4న అధిక సంఖ్యలో హాజరై తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## గ్యాస్ లీక్‌తో చెలరేగిన మంటలు

**- ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్యాస్ మొద్దులో ఉన్న పిన్ను సరిగాపనిచేయక పోవడంతో గ్యాస్ లీకై మంటలు చెల్లరేగడంతో ఇంటి యజమానితో పాటు మరో చిన్నారికి తీవ్రంగా గాయాలైన సంఘటన ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఇంటి యజమాని చిదురాల నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.... కొడకండ్లకు చెందిన యాకూబ్ సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ కనెక్షన్ ఉందని తెలిపారు. గత నెలరోజుల క్రితం గ్యాస్ మొద్దును కొడకండ్ల యాకూబ్‌సాయి భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అందజేశారని, తమ కుటుంబ అవసరాలకు వాడుకుంటున్న గ్యాస్ అయిపోవడంతో గ్యాస్ మొద్దును శనివారం అమర్చామని తెలిపారు. కాగా, గ్యాస్ మొద్దు పిన్నుకు రెగ్యులేటర్ అమర్చడంతో గ్యాస్ వాసన వస్తుందని రెగ్యులేటర్ను ఆఫ్ చేసేందుకు వెళ్లగా పక్కనే ఉన్న దేవుని గుడిలో దీపం వెలగడంతో లీకైన గ్యాస్ ఒక్కసారిగా అంటుకొని మంటలు చెలరేగాయని తెలిపారు. ప్రాణ రక్షణ కోసం ఇంట్లో ఎవరికీ నష్టం వాటిల్లకూడదని ఉద్దేశంతో మంటలు చెలరేగుతున్న గ్యాస్ మొద్దును బయటకు పడేశానని బాధితుడు నర్సయ్య తెలిపారు. ఇదే సమయంలో తనతోపాటు చిన్నారి చిదురాల రిషికకు తీవ్రంగా గాయాలయ్యాయని ఆయన తెలిపారు. ఇరువురిని పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం బాధితులను హనుమకొండ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్యాస్ మంటలకు 40శాతం గాయాలయ్యాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు అన్నారు. కాగా, ఏజెన్సీ నిర్వాహకులు గ్యాస్ మొద్దులను కస్టమర్లకు అందజేసే టప్పుడే గ్యాస్ పిన్ను సక్రమంగా ఉందా లేదా అని చూసుకోవాల్సి ఉండగా గ్యాస్ నిర్వహకులు అంటి ముట్టనట్లుగా వ్యవహరించడంతో ఇలాంటి సంఘటనలతో ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, అదేవిధంగా అధికారుల పర్యవేక్షణ కూడా లోపిస్తుందనే విమర్శలు వస్తున్నాయి.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**జనగామ టౌన్, నవంబరు 2 ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టరేట్‌లో ఈనెల 3న సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వివిధశాఖల అధికారులు క్షేత్రస్థాయిలో నష్ట ప్రభావంపై ప్రాథమిక అంచనాకోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి ప్రజావాణి రద్దు విషయాన్నీ జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

## ముమ్మరంగా పంట నష్టం అంచనా

**- క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారుచేయాలి**

**- జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భారీ వర్షాభావ ప్రభావంతో ప్రతీ ఒక్క నష్టపోయిన రైతునుకూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారుచేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఆదివారం ముంతా తుఫాన్ తాకిడికి గురై నష్టపోయిన రైతుల క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా పలు రైతు క్షేత్రాలను పర్యటించారు. ఈసారి పంట నష్టం వివరాల నమోదు కొరకు కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా పంట నష్టం వివరాలు రైతు వారీగా సేకరిస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తుఫాను తాకిడికి రైతులు వరి, పత్తి పంట నష్టపోయినందున దానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేశారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని జిల్లాలోని దేవరుప్పుల మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పంటనష్టపోయిన దారపు మధు, దారపు కుమార్‌లకు చెందిన పత్తిపంటలను పరిశీలించారు. అదేవిధంగా పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం, గూడూరు, జఫర్‌గడ్ మండలంలోని తిడుగు గ్రామంలో భారీ వర్షం, నీటి ప్రవాహం కారణంగా పూర్తిగా కొట్టుకపోయిన పంటలను సందర్శించి పరిశీలించి రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలని మహాత్మాజోతిబాపూలే నేషనల్ అవార్డు గ్రహీత, సామాజిక వేత్త, బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ముంజాల రాజేందర్‌గౌడ్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం బహుజన రాజ్యాధికార సమితి గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండా శ్రీశైలం సహకారం తో నర్సంపేట డీఎస్పీ ఇంచార్జ్ శివ భాగస్వామ్యంతో జరిగిన కార్యక్రమంలో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి పెద్దలు జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్, డాక్టర్ విశారదన్, మహారాజ్ రిటైర్డ్ ఐఏఎస్‌టి చిరంజీవిలు బాలరాజ్‌గౌడ్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మంతటా, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్నటువంటి ప్రతి మండల ఎమ్మార్వోకి రేపు



03 .11.2025 రోజున తమ తమ మండల పరిధిలోని రాజకీయాలకు అతీతంగా ఉండి బిసి సోయి కలిగిన బీసీ నాయకులు, ఇంటలెక్చువల్ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు మేధావులు మహిళలు విద్యార్థులు సబ్బండ బహుజనులు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి 42 శాతం బీసీ రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రంగాలలోనూ, స్థానిక సంస్థల లోను తప్పక ఇవ్వాలి అనే ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా తర్వాత రోజు ఆయన 4 వ, తారీఖున ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్‌ని కలిసి ఒక విజ్ఞాపన పత్రాన్ని ఇవ్వాలని, భావజాల వ్యాప్తిని చేస్తూ 42శాతం బిసి రిజర్వేషన్ల అమలును తప్పకుండా శీతాకాల పార్లమెంటు సమావేశములలో పెట్టి తీర్మానించి చట్ట సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి ఆమోదింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా కార్యాలయాల వద్ద హాజరై ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం బీసీ ఫ్రంట్ అధ్యక్షులు అబోతు రాజు, గౌడ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు పంజాల రాజు, గౌడ్,రామగిరి రవి, బాలిని శుభాష్, కొండోజు చరణ్, మొగిలి చర్ల రాజు రమేష్, చరణ్ ,పద్మ, రజిత, నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన నెక్కొండ మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హంస వరలక్ష్మి-నరేందర్ దంపతుల కుమారుడు పవన్‌కళ్యాణ్-హారిక వివాహ రిసెప్షన్ వేడుకలు జరిగాయి. ఇందులో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు హరీష్‌రెడ్డి, పాలాయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దెన రమేష్, బక్కి అశోక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు బయలుదేరిన బీసీ జెఏసి శ్రేణులు

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



హైదరాబాద్ జూబ్లీహిల్స్ కళింగ భవన్ లో జరిగే బీసీ జెఏసి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి నర్సంపేట నియోజకవర్గాల నుండి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, బీసీ జెఏసి చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బయల్దేరారు. వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాములు యాదవ్, గాదగోని బిక్షపతి గౌడ్ లు, దుగ్గొండి మండల జెఏసి చైర్మన్ బండారి ప్రకాష్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నూనె రంజిత్ ముదిరాజ్, కందాల వెంకటేశ్వర్లు, మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక, చెన్నూరి స్వామి ముదిరాజ్, కొక్కు అశోక్ ముదిరాజ్, మోకిడే శ్రీకాంత్ లతో పాటు బీసీ జెఏసి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు 2 కార్లు, ఒక బస్సులో 42 మంది బయలుదేరి తరలి వెల్లినట్లు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కట్టయ్య పల్లిలో ప్రధానదారికి ప్రక్కనే ఓ వేప చెట్టుకు విద్యుత్ తీగలకు ప్రమాదభరితంగా మారిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా చెట్టు విద్యుత్ తీగలకు ఆనుకొని ఉంది. వర్షం వచ్చినప్పుడు విద్యుత్ తీగలకు చెట్టు ఆనుకొని ఉండటంతో వర్షం కురిసిన సమయంలో కాలని దారిపై రావాలంటే కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ క్షణాన విద్యుత్ తీగలు తెటి క్రింద పడుతాయో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు విద్యుత్ తీగల పరిస్థితి లైన్‌మెన్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని కలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నాతాధికారులు చొరవ తీసుకొని ప్రమాదబరితంగా మారిన వేపచెట్టును తొలగించాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

## త్రైత సిద్ధాంత ప్రభోదసేవసమితి ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని గురిజాల గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక పౌర్ణమికి ప్రత్యేకంగా దీపాలు వెలిగించడం అందులోని జ్ఞానం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. సోమవారం అనేది ఆత్మ జ్ఞానంకు గుర్తు అని, మంగళవారం మోక్షంకు గుర్తు అని తెలుసుకోవడం మంచిదన్నారు. దీపం వివరణ, ప్రమిద మనిషి శరీరం మట్టితో సమానం అని మట్టి ప్రమిదలను వాడే వారని రెండు వత్తులు జీవాత్మ ఆత్మల కలయికకు గుర్తు వత్తులు వెలిగించే నిప్పు, గురువు ఇచ్చే జ్ఞానాగ్నికి గుర్తు నూనె మనిషి జీవితంకు జన్మ కు కారణమైన కర్మను ఇక్కడ నూనెగా భావించాలన్నారు. త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు సభ్యులు కృష్ణవేణి, కృష్ణవేణి, విజయ లలిత, సుమలత ,సుష్మ, హేమలత, ధన్వికా రవి, పాపక్క, సారమ్మ ,నయన్ దొర, వంశీ, వీరస్వామి, నవ్య శ్రీ, హర్ష, ఆర్యవర్ధన్, రాజలింగం, సంతోష, సుధాకర్, హారిక, భావనలు పాల్గొన్నారు.

## సంఘాల ఆర్థిక పరిపుష్టికోసమే పనిచేస్తున్నాం

నర్సంపేట, నవంబర్ 2, ప్రభాతవార్త

మెప్మా పథకంలో ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థిక పరిపుష్టే ధ్యేయంగా పనిచేస్తున్నామని పలువురు ఆర్‌పిలు అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ఆర్పీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. 1996 నుంచి స్వయం సహాయక సంఘాలలో ఎలాంటి వేతనం లేకున్నా తక్కువ పారితోషికంతో పనిచేస్తున్నామని 2018లో నెలకు రూ.4వేల పారితోషికం ఇచ్చేదని ప్రస్తుతం రూ.6వేలు పారితోషికం వస్తుందన్నారు. శాంతి పట్టణ సమాఖ్యలో ఉన్న ఆర్సిలము సంఘాలకు బ్యాంకు లోన్స్ ఇప్పించిన సమయంలో మా శ్రమను గుర్తించి ఎంతో కొంత ఖర్చులు ఇస్తున్నామే తప్పా మేము సంఘాల వద్ద ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకోవడం లేదన్నారు. సంఘాల పనితో పాటు, మున్సిపాలిటిలో సర్వేలో, ఇతర పథకాల అమలుకు సైతం కృషి చేస్తున్నామే తప్పా మేము ఎలాంటి అవినీతికి పాల్పడడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆర్‌పిలు ఉమ, రమ, జ్యోతి, సరిత, సునిత, మౌనికలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటరెడ్డి

చెన్నారావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త




పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడిగా మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మొగిళి వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో వెంకటరెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా వెంకటరెడ్డి చెన్నారావుపేట సిద్దార్థ గురుకులంలో విద్యాభ్యాసం పూర్తి చేసి విద్యార్థి సంఘ నాయకుడిగా అంచెలంచెలుగా జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగాడు. తొలుత డివిజన్ బాధ్యుడిగా ఆపై జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై రాష్ట్ర బాధ్యతలు రెండోసారి చేపట్టారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటరెడ్డిని తొటి విద్యార్థి సంఘ నాయకులు అభినందించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

దుగ్గొండి, నవంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బొనగాని శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి భార్య రమ కుమారులు బొనగాని కిట్టు, బొనగాని సిద్దు, తండ్రి బొనగాని ఆగయ్య ఆల్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నర్సంపేట మార్కెట్ కమటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, దంజ్యానాయక్, రొట్టె రమేష్, సొడారపు బాలయ్య, కొలిపాక భాస్కర్, దండు శ్రీనివాస్, కొత్తపెల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న అధికారులు
- అసంపూర్తి సమాచారంతో సర్దుబాటు అధికారులు నిర్లక్ష్యం
- యుఎఫ్ఆర్‌టిఐ కాంప్లెయిన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) అమలు పట్ల నిర్లక్ష్యం చేస్తూ సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కేందుకై పరోక్షంగా వ్యవహరిస్తున్నారని, చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా వ్యవహరించాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టిఐ క్యాంపెయిన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కన్వీనర్ ఎస్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి, పరిపాలనా వ్యవహారాల్లో గోప్యతను నివారించి, ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు అని అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు అధికారుల పనితీరులో పారదర్శకత పాటించేందుకు తీసుకువచ్చిన సమాచార హక్కు చట్టం ప్రభుత్వ అధికారుల తీరుతో అభాసు పాలవుతుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయని, అధికారులు సమాచారం ఇచ్చేందుకు నిర్దేశించిన సమయం ఉన్నప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదన్నారు. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన మొదట్లో ఎన్నో అవినీతి అక్రమాలు వెలుగు చూసి సామాన్యుడికి అదో బ్రహ్మాస్త్రంలా మారి అక్రమాలకు పాల్పడిన అధికారుల్లో గుబులు పుట్టించిందని, మొదట్లో చట్టం అమలులో సైతం అధికారులు పారదర్శకంగా వ్యవహరించేవారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఏదైనా సమాచారం కోసం దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు సమాచారం ఇచ్చేందుకు నిరాసక్తత చూపిస్తున్నారని, సమాచారం ఇచ్చేందుకు సరిపడా సిబ్బంది లేరని కాలయాపన చేస్తున్నారని, లేదంటే సమాచారం మా వద్ద లభ్యం కావడం లేదంటూ సమాచారం ఇవ్వకుండా తప్పించుకుంటూ అధికారులు ఒక వేల తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సి వచ్చినా పూర్తి సమాచారం ఇవ్వకుండా అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకుంటున్నారన్నారు. అధికారులు పాలకుల పనితీరులో పారదర్శకత లోపించి అక్రమాలకు పాల్పడుతుండటంతో సమాచార హక్కు చట్టం నిర్వీర్యం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. సామాన్య పౌరులు ఏదైనా కార్యాలయంలో సమాచారం అడిగితే సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉండగా సుమారు 5060 రోజులు గడుస్తున్న సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడకపోతే సమాచార హక్కు చట్టం అమలు కోసం రాష్ట్రంలో ఉద్యమం చేయక తప్పదని, దీనిపై నిరంతర పోరాటం సాగిస్తామని, యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ తెలంగాణతో పాటు పలువురు మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్య వాదులు కోరుతున్నారని, ప్రజలు, పౌరులు అందరూ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# 108 అంబులెన్స్ లో పురుడు పోసిన సిబ్బంది

మంథని ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన గోవిందుల మోనిక (28) ఆదివారం పురిటి నొప్పులు ప్రారంభం రావడంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకోగానే మహిళకు పురిటి నొప్పులు తీవ్రతరం కావడంతో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్ చాకచక్యంగా వ్యవహరించి వారి గృహంలోని డెలివరీ నిర్వహించడం జరిగినది.మహిళ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది ప్రాథమిక చికిత్స అనంతరం తల్లి,బిడ్డలను తదుపరి చికిత్స నిమిత్తం పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారని తెలిపారు. సకాలంలో స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నిమ్మతి శ్రీనివాస్, పైలెట్ మామిడి సంపత్ లకు మాతా శిశు ఆరోగ్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నం.. అడ్డుకున్న ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు పోలీస్ సిబ్బంది వెంటనే వచ్చి సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్నారు అనంతరం ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూర్‌పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహ్నాన చేస్తుండగా పొత్కపల్లి ఎస్సై రమేష్ తోపాటు పోలీసులు అడ్డుకున్నారని అన్నారు అదేవిధంగా జూబ్లీహిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ ఓడిపోతుందని భయంతో ఏం చేయాలో అర్థం కాక ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి భయంతో ఆపరేషన్ సింధూర్ గురించి అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు ఖండించారు అలాగే అకాల వర్షం వల్ల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఒక ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గాలలో రైతులకు భరోసా కల్పించకుండా ప్రచారంలో తిరుగుతున్నారు గత ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు మీకు ప్రజల పైన రైతుల పైన చిత్త శుద్ధి ఉంటే ఈ అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు



ఒక ఎకరాకు 35 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని అలాగే కూరగాయలు పండిస్తున్న రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని అలాగే వర్షానికి తడిసి నల్లబడ్డ వడ్లను ఏలాంటి మ్యాచర్ లేకుండా కొనుగోలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొలనూర్ మాజీ ఎంపిటిసి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెడుదుల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, మండల కార్యదర్శి కొత్తం శ్రీనివాస్ రెడ్డి, శాతల్ల కుమార్ , మెరుగు కృష్ణ,బూత్ అధ్యక్షులు కోక్కుల శ్రీకాంత్,క్యాతం మల్లేష్, బేరం తిరుపతి, చీదురు సాగర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# బిట్టుపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మండలం బిట్టుపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ కమిటీ మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యూత్ అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉప అధ్యక్షుడు ధర్మల సతీష్, ప్రధాన కార్యదర్శి గా చేరుకుతోట భగత్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈసందర్భంగా సాదుల శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పనిచేయాలని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు తొమ్మిది గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరిగిందని త్వరలో అన్ని గ్రామాలలో యూత్ కాంగ్రెస్ కమిటీలను నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షుడు కెక్కర్ల సందీప్, గ్రామశాఖ అధ్యకుడు పోగుల మహేందర్, ఉపఅధ్యకుడు గువ్వల రాజమల్లు చిలివేరి మల్లయ్య, తోట మల్లయ్య, తోట్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదావరి నదికి హారతి

ధర్మపురి ప్రభాతవార్త





కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.సాయంత్రం వేళలో దేవస్థానం నుండి అర్చకులు ,అధికారులు, పాలకమండలి సభ్యులు,శారద మండలి సభ్యులు మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లారు.అనంతరం గోదావరి తీరాన అర్చకులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గోదావరి నదిలో దీపాలను వదిలారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు అంబేద్కర్ కీర్తిని స్మరించుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రతి భారత పౌరుడు అంబేద్కర్ కీర్తిని స్మరించుకోవాలని బ్యాక్ వర్డ్ అండ్ మైనారిటీస్ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రేవెల్లి రవీందర్ అన్నారు. గొల్లపల్లి లో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణలో భాగంగా ముఖ్యఅతిథిగా రవీందర్ విచ్చేశారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరు చదివేలా ప్రోత్సహించాలని చదివి అర్థం చేసుకొని పాటించాలని సూచించారు. రాజ్యాంగ పీఠిక భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమలో కొండ్ర తిరుపతి అధ్యాపకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు,కచ్చు కొమురయ్య, అడ్వకెట్ చిర్ర దిలీప్,మారం రాజ శేఖర్, తాజా మాజీ ఉపసర్పంచ్ శాలి వాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవుల మద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, పర్లపెల్లి నరేందర్, చెవులమద్ది గంగాధర్, జంగిలి ఎల్లయ్య, జెరిపోతుల నరేష్, ఎరవేణి కన్నా,భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య, దావుల రాకేష్,నరసాని అనిల్ రెడ్డి,గంగాధర మధుసూదన్, అంజి, శ్రీనివాస్, కొండయ్య,రాజలింగు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.



# నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి

## సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 2**

నవంబర్1 నుండి 9 వరకు అమర వీరుల సంస్మరణ సభలు జరపాలని అని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో గల కాచనపల్లి అమరవీరుల స్తూపం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం,తుడుం రామన్న స్మారక స్థూపం,ఇర్సులాపురం అమర వీరుల స్తూపం,రామగుండాల అమరవీరుల స్థూపం,కారుకొండ చేపూరి ధనుంజయ,చేపూరి రంగన్న స్మారక స్థూపం,అల్లిగూడెంలోని ముఖ్తార్ పాషన్న,దొరన్నల స్మారక స్థూపం,చేరువుముందు కొత్తగూడెం తాటి ముత్తన్న స్మారక స్థూపాలపై పార్టీ జెండాలు ఆవిష్కరించి అమరవీరుల సంస్మరణ సభలు జరుపడం జరిగింది. ఈ కార్యక్రమాలలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్యతో పాటు పార్టీ,ప్రజాసంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులు ఎస్కే. మదార్,బండపల్లి వెంకటేశ్వర్లు,




కన్మంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,కవిత.అరెం కోటమ్మలు పాల్గొని మాట్లాడుతు భారత విప్లవోద్యమ చరిత్రలో అనేక మంది కమ్యూనిస్టు విప్లవ కారులు విప్లవోద్యమ నిర్మాణం కోసం,ప్రజల కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని వారన్నారు. నవంబర్ నెలలోనే కమ్యూనిస్టు విప్లవ కారులైన అగ్రశ్రేణి నాయకులు,కార్యకర్తలు అమరులైనారని అన్నారు. మార్క్సిజం.లెనిన్నిజ. మావో ఆలోచనా విధానాన్ని మార్గ దర్శకంగా తీసుకొని నక్సల్బరి,శ్రీకాకుళ పోరాటాలు ముందుకు వచ్చాయని,ఈ పోరాటాల ప్రభావంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో గోదావరి లోయ విప్లవోద్యమానికి పునాదులు వేశారని,ఈ విప్లవోద్యమ స్ఫూర్తితో అనేక మంది ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ప్రజల తరపున నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. ప్రభుత్వం ఉద్యమాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని అనేక కుట్రలు పన్ని ఎంతోమంది విప్లవ [illegible] నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా కాల్చి చంపిందని అన్నారు. విప్లవ కారుల నాయకత్వంలో లక్షలాది ఎకరాల పోడు భూములను ప్రజలకు సాధించి పెట్టిన చరిత్ర ఉందన్నారు. అమర వీరులను స్మరించుకోవడం అంటే వారి త్యాగాలను,ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లినప్పుడు మాత్రమే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని వారు అన్నారు. గ్రామ, గ్రామాన అమరవీరుల సంస్మరణ సభలు జరుపాలని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కొదుమూరి వీరభద్రం, కుంజ వసంత,గణేష్, కుక్కమూడి జనార్ధన్,చంద అరుణ, గుగులోతు హన్మా, రాంబాబు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

**గార్ల,నవంబర్2,ప్రభాతవార్త:**



మండలంలోని మద్దివంచ అమరవీరుల త్యాగాలు మరువలేనివని మాజీ సర్పంచ్ బాబురావు అన్నారు. అమరవీరుల వర్ధంతి సభల నిర్వహణలో భాగంగా ఆదివారం మద్దివంచ అమరవీరులు గౌని వీరయ్య, బాడిషా సైదులు, మారుతి బిక్షం తదితరుల స్థూపాలపై జెండాలను ఆవిష్కరించారు. వారు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మల్లేశం, భద్రయ్య, పాండు రంగయ్య, వెంకన్న, శ్రీను, జలీల్, లింగస్వామి, వేణు, కిరణ్, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**గార్ల,నవంబర్2,ప్రభాతవార్త:**

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మండలంలోని సీతంపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆటోలో ముగ్గురు వ్యక్తులు పది బ్యాగులలో పిడిఎస్ బియ్యాన్ని తీసుకెళ్తున్న క్రమంలో వారిని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు

**ధర్మపురి, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం పిచ్చికుక్క దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. గ్రామంలోని ఓ వీధిలో నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తులపై పిచుక్క దాడి చేయగా ,గ్రామానికి చెందిన బీసగోని చంద్రయ్య, మొగిలిపాక చంద్రయ్య, బోండ్ల లక్ష్మణ్ లకు గాయాలయ్యాయి. సదరు బాధితులను చికిత్స కోసం ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి కి తీసు కువెళ్లారు. అక్కడినుండి బీసగోని చంద్రయ్యను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాగా దాడి చేసిన పిచ్చుకుక్కను గ్రామస్తులు కొందరు ఆవేశంతో చంపివేశారు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**రుద్రంగి ప్రభాతవార్త:**

రుద్రంగి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను స్థానిక ఇందిరాచౌక్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అపరేషన్ సిందూర్ పై దేశ సైనికులపై పోలీస్ వ్యవస్థపై ఇష్టానుసారంగా మాట్లాడడం ఆయన విజ్ఞతాకే వదిలేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి అనే స్థాయి మరిచి రేవంత్ రెడ్డి దేశ సైనికుల గురించి నోటికి వచ్చినట్టు మాట్లాడడం మూర్ఖత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే భారతదేశ వ్యతిరేక పార్టీ అని రేవంత్ రెడ్డి మాటల్లో స్పష్టం అయిందని అన్నారు. బిజెపి పార్టీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి అని మర్చిపోయి బిజెపి పార్టీపై దేశంపై రేవంత్ రెడ్డి దుర్భసలు ఆడుతున్నారని ఇకముందు బిజెపి పార్టీని దేశాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో,బిజెపి పార్టీఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి,అక్కినేపల్లి నర్సింగరావు,గెంటే మల్లయ్య,నెవురి కిషన్,పండుగ గంగాధర్, రాచకొండ గంగ నరసయ్య,మోతే నితిన్,పల్లి మనోజ్,మర్రిపల్లి దశరథం,శెట్టిపల్లి జనార్ధన్, బాసని దయానందం,లౌడ్య శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో మరోసారి దొంగతనం

## వంద రోజుల్లో రెండోసారి ఘటన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పైన ఉన్న పాన్ షాపులో శనివారం అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. గుర్తు తెలియని దుండగులు షాపును తాళాలు పగలగొట్టి లోపల ఉన్న వస్తువులను అపహరించారు. ఈ ఘటనతో వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. షాపు యజమాని తెలిపిన వివరాల ప్రకారం మూడు నెలల క్రితం కూడా ఇదే షాపులో దొంగతనం జరిగి సుమారు రూ.30వేల వరకు నష్టం వాటిల్లిందని, ఇప్పుడు మళ్లీ గుర్తుతెలియ దుండగులు టార్గెట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారన్నారు. ఈ చోరీలో సుమారు రూ. 20 వేల విలువ గల వస్తువులు దొంగతనానికి గురైనట్లు యజమాని తెలిపారు. దొంగతనానికి గురైనట్లువరుసగా దొంగతనాలు జరగడం స్థానిక వ్యాపార వర్గాల్లో భయాందోళన కలిగించింది.మండల కేంద్రంలో సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉండటం వల్ల దొంగలను గుర్తించడం కష్టంగా మారింది. పోలీసు అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని స్థానికులు అధికారుల ను కోరుతున్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# గంగపుత్ర ఫిషర్‌మెన్ సంఘం కమిటీ ఎన్నిక

**మహబూబాబాద్ టౌన్,నవంబర్2,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ గంగపుత్ర ఫిషర్‌మెన్ సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా దేశబోయిన రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పొక్కుల శ్రీనివాస్, కోశాధికారిగా దేశబోయిన శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాధాకృష్ణ మాట్లాడుతూ గంగపుత్ర సంఘం బలోపేతానికి తమవంతు కృషిచేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సంఘం అధికారిగా వెంకటేశ్వర్లు వ్యహరించారు.

# సోడా యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



సోడా యూనియన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అన్నారు. శనివారం వరిపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోడా కార్మికులు అడ్డాలు లేక ఇబ్బందులఉు పడుతున్నారని రోడ్డుపై చేసే వ్యాపారానికి పోలీసులు, మున్సిపాలిటి వారితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపాలిటి వారే సోడా కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50ఏళ్ల దాటిన కార్మికునికి రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, లేబర్ కార్డుతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అదేవిధంగా సోడా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రూ.20వేలు ఆర్ధిక సహాయం అందించాలని లేనియెడల ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య, అఫ్జల్, పాషా, నారాయణ,శ్రీను, బిక్షపతి, మైబెల్లి, వెంకన్న, నగేష్, వెంకటాద్రి, రాజు, పద్మ, ఐలయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్ధికసాయం

**గార్ల,నవంబర్2,ప్రభాతవార్త:**

స్నేహానికి కులం, మతం, ఆర్థిక బేధాలు ఉండవని నిరూపిస్తూ 1987-88పదోవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మిత్రునికి ఆర్ధికసాయం అందించారు. వివరాల్లోకి వెళితే గార్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న దబ్బేటి శ్రీను గత కొన్ని రోజులుగా గుండె సంబందిత వ్యాదితో బాధపడుతూ ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆదివారం అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం తమ వంతుగా రూ.27వేలు అందజేశారు. గతంలో ఈ బృందం ఇబ్బందుల్లో ఉన్నమిత్రులకు 2లక్షల మేర ఆర్థికసాయం అందించారు. తమకు సహాయం అందించిన మిత్రులకు శ్రీను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వడ్లమూడి నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌గౌడ్, హన్మంతు, వెంకన్న, రవి, శంకర్, మజీద్, సునిత తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నర్సింహులపేట,నవంబర్02 ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో దేశ సైన్యంపై ,కేంద్రప్రభుత్వం,బీజేపీ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ఆదివారం దహనం చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ మాట్లాడుతూ.. తమ పార్టీపై వ్యాఖ్యలను వెనుకకు తీసుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అధికార దుర్వినియోగంతో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శులు ఎరనాగి కుమారస్వామి,ఆలకుంట్ల జంపయ్య,మండల ఉపాధ్యక్షులు మెరుగు యాకయ్యగౌడ్,నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు దాసరి వీరన్న,కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బోధకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

### మండల విద్యాధికారి రామ్మోహన్ రావు

నర్సింహులపేట,నవంబర్02 ప్రభాత వార్త



మండలంలో పూర్వ ప్రాథమిక పాఠశాలలో బోధకుల,ఆయాల నియామకాలకు ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి రామ్మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.మండలంలోని ఎంపీ యూపీఎస్ బోడుకతండా పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఇన్స్పెక్టర్ పోస్ట్ కు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉండాలని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.ఆయా పోస్టుకు కనీస విద్యార్హత ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని స్థానిక ప్రాంతంలో నివాసం ఉండాలని,స్థానిక గ్రామ పంచాయతీ,మండలం,జిల్లా వాసులై ఉండాలన్నారు.నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 నుంచి 44 ఏళ్ల వయస్సు ఉండాలన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యూఎస్ వారికి ఐదేళ్ళ,మాజీ సైనికులకు మూడేళ్ళ,దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుందని,బోధకులకు నెలకు రూ.8000లు,ఆయాకు రూ.6000కు గౌరవ వేతనం వస్తుందన్నారు.

## అధిక ధరలకు.. యూరియా అమ్మకాలు

### రైతు వేదిక ముందు రైతుల ఆందోళన

నర్సింహులపేట,నవంబర్ 02 ప్రభాతవార్త



అధిక ధరలకు యూరియాను అమ్ముతూ.. వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం జయపురం గ్రామ రైతు వేదిక ముందు రైతులు ఆందోళన నిర్వహించారు.ఆదివారం మండల కేంద్రంలోని జయపురం, కౌసల్యదేవిపల్లి గ్రామాల క్లస్టర్ పరిధిలోని రైతులకు 444 బస్తాల యూరియా వచ్చింది.రైతు వేదికలో చిట్టీలు ఇచ్చి ప్రైవేటు డీలర్ల వద్ద నుంచి అమ్మకాలు జరుపుతున్నారు.ఇదే అదునుగా భావించిన దుకాణ డీలర్లు బస్తాకు రూ.267 తీసుకోవాల్సి ఉండగా రూ.320 తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.వ్యాపారుల దోపిడీని అరికట్టకపోతే ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.ఈ విషయంపై స్థానిక మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ను వివరణ కోరగా.. రైతుల అవసరాల మేరకే యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు.ఇక నిర్ధారించిన ధర కంటే ఎక్కువ దరకు యూరియా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అమ్మకాలు జరిపిన ప్రైవేటు డీలర్లకు నోటీసులు పంపి తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం

నర్సింహులపేట,నవంబర్02 ప్రభాతవార్త



నర్సింహులపేట మండల కేంద్రంలోని శ్రీ గోపయ్య,తిరుపతమ్మ స్వామి ఆలయంలో కార్తీకమాసం ఏకాదశిని పురస్కరించుకొని శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.శ్రీ చక్ర పుష్పాలంకరణ పూజా కార్యక్రమం కూడా నిర్వహించారు. అనంతరం నిత్య కళ్యాణం సంప్రదాయ బద్ధంగా విశ్వక్సేనన పూజ,పుణ్యాహవాచనం,కంకణ ధారణ,మాంగల్య ధారణ వేద ఆశీర్వచనంతో కళ్యాణ ప్రక్రియ ముగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కొత్త వెంకటమ్మ సురేందర్ రెడ్డి దంపతులు,భక్తులు మంచినీళ్ల పుష్పమ్మ మల్లారెడ్డి,ఎనగండ్ల పద్మ సోమిరెడ్డి,పోలేపల్లి భక్కి రెడ్డి దంపతులు తదితరులు ఉన్నారు.

## నేనున్నానంటూ చలించే హృదయుడు 'సతీష్'

నెల్లికుదురు,నవంబర్ 2, ప్రభాతవార్త



సహాయగుణం, మంచిమనస్సుకుతోడు కష్టం వచ్చిందంటే నేనున్నానంటూ ముందుకొస్తూ కష్టంతో ఉన్నవారికి అపన్నహస్తంగా ఆర్థికంగా తొడై సహాయసహకారాలు అందిస్తున్న మండలంలోని రామన్నగూడెం గ్రామం చెందిన బిసి వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుతోట సతీష్.ఆదివారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ.... ఇతరులకు కష్టం వచ్చిందంటే తనకు కష్టంగా వచ్చినట్లుగా చలించే హృదయం తమదని,ఈ క్రమంలో తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన ముస్లీం యువకుడు ఎండి షకీల్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడ్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడ్తున్న క్రమంలో నాకు తెలిసిన సమాచారం మేరకు మంచి మానవ దృక్పథంతో స్పందించి హస్పత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు ముున్ముందు ఎల్లవేళల అండగా ఉంటామని అదైర్యపడొద్దని భరోసా కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్ది రాజేష్,వెన్నం క్రాంతి,కొంపెల్లి శ్రీశైలం,బొల్లు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం కంటి అద్దాలు ధ్వంసం

### లింగాపూర్ గ్రామంలో ఘటన

### దళితుల ఆగ్రహం..

మానకొండూర్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు ఉన్న కంటి అద్దాలను గు ర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలని ఆదివారం గ్రామ దళి తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాపూర్ గ్రామంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కంటి అద్దాలను శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసి ఉంటారని, ఆదివారం ఉదయం చూడగా విగ్రహం కంటి అద్దాలు ధ్వంసమై కనబడిందన్నారు. అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి భారత రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని గ్రామ దళిత నాయకులు డిమాండ్ చేశారు.

## తొర్రూరు వార్త

## లక్ష్యంతో ముందుకు సాగాలి

### మండలంలో ఆర్చరీ స్టేట్ మీట్ ప్రారంభం

నెల్లికుదురు,నవంబర్ 2,ప్రభాతవార్త



ఆర్చరీ క్రీడాకారులో పట్టువిడవని లక్ష్యంతో ముందుకు సాగాలని ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అభివృద్ధి కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య అన్నారు.ఆదివారం నెల్లికుదురు మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య సారథ్యంలో ఎస్ జి ఎఫ్ స్టేట్ లెవెల్ ఆర్చరీ కాంపిటీషన్లను నిర్వహించారు. ఈ కాంపిటీషన్లో వివిధ జిల్లాల నుండి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొనగా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం శంకరయ్య మాట్లాడారు.. విశ్వ క్రీడ వేదికలైన ఒలంపిక్స్ ఆర్చరీ క్రీడాకారుల గోల్ కావాలని అందుకు తగిన సమయం కేటాయించి శ్రమించాలన్నారు. ప్రతిక్షణం తమ లక్ష్యం కోసమే తపించాలన్నారు.. విలువిద్యతో ఆర్చరీ క్రీడాకారులకు విలువైన భవిష్యత్తు ఉందన్నారు. అందుకు శ్రమించి తమ భవిష్యత్తుని తామే తీర్చిదిద్దుకోవాలని సూచించారు. వృథా ప్రయాసల కోసమో, టైం పాస్ కోసం ఆర్చర్ క్రీడ ఉపయోగపడదు అన్నారు.దూర దృష్టితో ఆలోచించి ఆర్చరీ క్రీడను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునే బాధ్యత క్రీడాకారులదేనన్నారు.. ఆర్చర్ లో ప్రతిభ సాధిస్తే తమకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులు బాల్యం నుండే ఒక సంకల్పంతో కృషి చేయాలన్నారు. అలాగే క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యం విజ్ఞానం పెరుగుతుందన్నారు.తద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చున్నారు.ప్రతి క్రీడాకారుడు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను కనబరిచి పుట్టిన ఊరుకు, తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్ లకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

## ప్రీ ప్రైమరీ, ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నెల్లికుదురు,నవంబర్ 2,ప్రభాతవార్త3

ప్రీ ప్రైమరీ తరగతులు బోధించేందుకు ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించనున్నది ఈ నేపథ్యంలో నెల్లికుదురు మండలంలో మునిగలవీడు ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతిలను ప్రారంభించడానికి అనుమతి లభించింది. ప్రీ ప్రైమరీ బోధించేందుకు రెండు పోస్టులు మంజూరైనట్లు తెలిపారు పూర్వ ప్రాథమిక బోధకులు (ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ )పోస్టుకు ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఉండాలి ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలి బాలవిద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హత ఉన్న అభ్యర్థులకు, వితంతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది ఎంపిక ప్రక్రియలో స్థానిక మండల వాసి, స్థానిక గ్రామపంచాయతీ , స్థానిక ప్రాంతంలో నివాసి అయి ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది నోటిఫికేషన్ తేదీ నాటికి అభ్యర్థులు 18 సంవత్సరాల నుండి 44 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సి/ఎస్టి/బిసి/ఈ డబ్లుఎస్ వారికి 5 సంవత్సరాలు మాజీ సైనికులకు మూడు సంవత్సరాలు, వికలాంగులకు 10 సంవత్సరాలు సడలింపు ఉంటుంది. ఈ ఉద్యోగం తాత్కాలిక ప్రాతిపదికన తీసుకోవడం జరుగుతుంది ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్కు నెలకు రూ. 8వేలు గౌరవ వేతనం ఆయాకు నెలకు రూ.6వేలు గౌరవ వేతనం చెల్లించబడుతుంది విద్యా సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వీరికి గౌరవ వేతనం చెల్లించబడుతుంది అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల ఏడవ తారీఖు లోపు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించగలరు.

## కేసముద్రం లో పలు రైళ్ళ హాల్టింగ్ కోసం ఎంపి వద్దిరాజు రవిచంద్రకు వినతి

*కేసముద్రం 2 నవంబర్ ప్రభాతవార్త.*

కేసముద్రం లో పలు రైళ్ళ హాల్టింగ్ కోసం ఎంపీ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు స్థానిక నాయకులు వినతి పత్రం అందజేశారు. కేసముద్రం చుట్టుపక్కల గ్రామీణ మరియు సెమీఅర్బన్ ప్రాంతాలకు కీలకమైన వ్యాపార మరియు రవాణా కేంద్రంగా పనిచేస్తున్న కేసముద్రం రైల్వే స్టేషన్ లో తిరుపతిసికింద్రాబాద్ పద్మావతి ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12763) సాయినగర్ షిర్డీవిశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17206/17205) షిర్డీ సాయి నగర్‌కాకినాడ పోర్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 17208/17207) నరసాపూర్‌నాగర్‌సోల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12787/12788) సికింద్రాబాద్‌గుంటూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12705/12706) సికింద్రాబాద్‌మణుగూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నం. 12745/12746) పలు రైళ్ల హాల్టింగ్ కోసం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలసి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భముగా



ఎంపి (రాజ్యసభ సభ్యుడు) వద్దిరాజు రవిచంద్ర సానుకూలంగా స్పందించి వెంటనే కేంద్ర రైల్వే మంత్రి మరియు అధికారులతో ఫోన్లో విషయాన్ని వారి దృష్టికి తీసుక వెళ్లారు. రైల్వే అధికారులతో చర్చించి కేసముద్రం రైల్వే స్టేషన్ లో గతంలో హాల్టింగ్ ఉన్నవి మరియు కొత్తవి పలు సూపర్ ఫాస్టు మరియుహామీ ఇవ్వడం జరిగిందని చందా గోపి తెలిపారు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌కు ప్రయత్నిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని చందా గోపి తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్వామి ఏకాంతం శ్రీనివాస్ రాము సుభాష్ లక్ష్మీ మ్నారాయణ అమరేందర్ తదితరులు ఉన్నారు

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బడే నాగజ్యోతి



*కొత్తగూడ నవంబర్ 02 ప్రభాతవార్త :*

వెలుబెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోలారం మాజీ సర్పంచ్ వజ్జ పాపయ్య సతీమణి అనారోగ్యంతో మరణించగా, కిష్టాపురం గ్రామంలోని బూర్క ప్రశాంత్ కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.ఆదివారం వారి నివాసానికి వెళ్ళి పరామర్శించిన ములుగు నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మనబోయిన వేణు యాదవ్, భూపతి తిరుపతి, బానోతు వీరన్న , వాసం వెంకన్న , మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, పుల్చం నారాయణ, బానోతు కిషన్ నాయక్, అజ్మీరా రమేష్త, క్కెలపల్లి దేవేందర్ రావు, వాసం రాములు, బానోతు పరమేష్, చింత అనిల్ , కుంసోత్ వెంకట్, అజ్మీరా రవి, రాజన్న ననుబోతుల లింగన్న బోలా రమేష్ ఉల్లింగుల బాలకోమూరు కొనుకటి ప్రశాంత్ కొమరం సిద్దు బూర్కా శివాజీ యట్టి శ్రీను బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకునే బాధ్యత మంత్రి సీతక్కకు లేదా

*కొత్తగూడ నవంబర్ 03 ప్రభాత వార్త*

: ముంథా తుఫాన్ వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తురని వ్యాఖ్యానించారు. అకాల వర్షాల వల్ల కొత్తగూడ గంగారం మండలాల్లో 200 ఎకరాల పంట నష్టం జరిగిందని, నష్టం జరిగిన కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచన వేసి రైతులను ఆదుకోవాలని ఆమె తెలిపారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ.50 వేలు ఖర్చు అవుతుందని, అందుకే రైతులకు ఎకారానికి రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమ్మనబోయిన వేణు యాదవ్, బానోతు నెహ్రూ, భూపతి తిరుపతి, బానోతు వీరన్న, వాసం వెంకన్న, మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, పుల్సం నారాయణ, బానోతు కిషన్ నాయక్, అజ్మీరా రమేష్, తక్కెల పల్లి దేవేందర్ రావు, వాసం రాములు, బానోతు పరమేష్, చింత అనిల్, కుంసోత్ వెంకట, అజ్మీరా రవి, ననుబోతుల లింగన్న, బోలా రమేష్, ఉల్లింగుల బాలకోమూరు, కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు, బూర్కా శివాజీ ,యట్టి శ్రీను, బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే పత్తి విక్రయించండి

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*



పత్తి రైతులు తమ పత్తి ఉత్పత్తులను సిసిఐ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి కోరారు. గూడూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని పత్తి రైతులు నెక్కొండ వ్యవసాయమార్కెట్ వారి ఆధ్వర్యంలో భవాని కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రానికి పత్తిని తరలించి విక్రయించాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రంలో తేమ శాతాన్ని బట్టి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందన్నారు. తేమశాతం 8 నుండి 12 వరకు ఉన్న పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లాలన్నారు. పత్తి 8 శాతం తేమ ఉంటే రూ.8110, 9 శాతం ఉంటే రూ.8028, 10 శాతం ఉంటే రూ.7947, 11 శాతం ఉంటే రూ.7866, 12 శాతం ఉంటే రూ.7785 మద్దతు ధర లభిస్తుందన్నారు. పత్తి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండలానికి చెందిన మార్కెట్ డైరెక్టర్లు సమ్మెట శ్రీనివాస్, కందిక సుమలత పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కార్తికమాసోత్సవ వేడుకలు

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*



గూడూరులోని సనాతన శివాలయంలో పవిత్ర కార్తీక మాసోత్సవ వేడుకలు ప్రతి నిత్యం కొనసాగుతున్నాయి. గత నెల 22 నుండి కార్తీకమాసం ప్రారంభం కాగా హరిహరాదులకు ప్రీతిప ాత్రమైన ఈ మాసం ఆసాంతం స్థానిక శివాలయంలో , లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నిత్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కార్తీకమాస ఆరంభానికి సూచకంగా అదేరోజు శివాలయంలోని ధ్వజస్థంభంపై ఆకాశదీప ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ప్రతి రోజు సాయంత్రం ఆకాశదీపాన్ని ప్రత్యేక పూజల మధ్య భక్తులు ఆవిష్కరిస్తున్నారు. ప్రతిరోజు వేకువజామునే శివాలయానికి వెళుతున్న భక్తులు శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం పంచనాద హారతి సమర్పిస్తున్నారు. కాగా ఈనెల 5న కార్తీకపౌర్ణమి వేడుకలను శివాలయంలో ఘనంగా నిర్వహించే దిశగా ఆలయ కమిటి సమాయత్తమవుతున్నది.

## వరికి మచ్చ తెగులు

*గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త*

అధిక వర్షాల కారణంగా వరిలో గింజ మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున్న దాని నివారణకు ప్రోపికొనజోల్, స్పైరోమేసిఫిన్‌లను కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఇది సంభవించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా వరిలో కంకినల్లి కూడా ఆశించే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దీని నివారణకు స్పైరోమేసిఫిన్‌ను నిటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

## అయ్యప్ప సేవా సమితి చేయూత

*కొత్తగూడ నవంబర్ 2 ప్రభాత వార్త :*



మండలంలోని కిస్టాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన తోటి అయ్యప్పస్వామి బుర్క ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో 10,000 ఆర్థిక సహాయం అందించి తమ సంతాపాన్ని తెలియజేశారు.అనంతరం గోవర్ధన్ గురుస్వామి, అయ్యప్ప స్వాముల ఆలోచనల మేరకు ప్రశాంత్ కుటుంబానికి వారి ఇంటికి అవసరమైన గోడలను నిర్మించేందుకు తోడుగా అయ్యప్ప సేవ సమితి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు వాసం వీరస్వామి, యాదగిరి కిరణ్ కుమార్, అజ్మీరా రాజన్న, వట్టం సుదర్శన్, వేయికండ్ల జితేందర్, మల్లెల వీరస్వామి,వాసం సురేష్, గుగులోత్ వీరన్న, డాక్టర్ కృష్ణ, వాసం వెంకన్న, బాణోత్ నరేష్, అజ్మీరా రమేష్ నాయక్, తో పాటు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మన రోడ్డును మనమే బాగు చేసుకుందాం.

*... కేసముద్రం నవంబర్ 2 ప్రభాతవార్త.*



....అర్పణపల్లి గ్రామ యువకుని చొరవతో రహదారిపై ఏర్పడిన భారీ గుంతలు మొరంతో పూడ్చివేత...... అర్పణ పల్లి గ్రామములో వట్టి వాగు మొన్న కురిసిన తుఫాను తో భారీ వర్షాలు కురవగా వట్టి వాగు ప్రవాహం ప్రమాద స్థాయి కంటే మించి ప్రవహించడంతో ప్రధాన రహదారి వరద ఉధృతికి వట్టి వాగు సమీపంలో ప్రధాన రహదారి పై భారీ కుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ప్రదేశంలో అర్పణపల్లి గ్రామానికి చెందిన యువకుడు, జర్నలిస్ట్ గంధం భరత్ చొరవ తీసుకుని ఒక టిప్పర్ తో మొరం తెప్పించి డోజర్ మరియు రోడ్ రోలర్ సహాయంతో రోడ్డు చదును చేయించి వాహనదారులకు కేసముద్రం వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను మొరంతో రోడ్డును బాగు చేయించిన గంధం భరత్ ను అర్పణపల్లి గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## రోడ్డు కు ఇరువైపులా మొక్కల తొలగింపు

*గంగారం నవంబర్ 2,ప్రభాతవార్త.*

మండలంలో కోమాట్లాగూడెం నుండీ జంగలపల్లి గ్రామం వరకు రహదారికి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులకు,నీ నున్న,ను అంటూ గంగారం మాజీ జడ్పిటిసి ఈసం రామ సురేష్ తన స్వంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి,వాహనదారుల ప్రమాదాల నుండి రక్షి ంచారు దీనితో వాహనాదారులు ఆమె సేవను గుర్తించి,మండల ప్రజలు అభినందించారు,



# మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**-కలెక్టర్ డా.సత్యశారద**

**సంగెం, నవంబర్ 2, ప్రభాతవార్త**

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద సూచించారు. సంగెం మండల పరిధిలోని గవిచర్ల గ్రామంలో గల ఆదివారం రోజున మాడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ నిర్వాహణలో భాగంగా వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, బియ్యం నిల్వలు





కూరగాయలు తదితర వంట సామాగ్రి నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పాఠశాల సముదాయాన్ని చుట్టు పరిసరాలను మొక్కల పెంపకాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో గాని, గురుకులాల్లో గాని బాలబాలికల కోసం పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చర్యలు తీసుకుంటుందని మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని రోజు వారిగా తాజా కూరగాయాలు వాడాలని, పుచ్చులు లేకుండా చూడాలని నిల్వలు ఉంచిన [illegible] ఉపయోగించవద్దన్నారు. స్టోర్ చేసిన బియ్యం నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆహార పదార్థాలు కాకుండా కూరగాయలు, పప్పుదినుసులు, వంటకు సంబంధించినవన్ని నేలపై కాకుండా గాలి, వెలుతురు తాకే విధంగా ట్రేలల్లో ఉంచాలని వార్డెన్‌లకు తగు సూచనలు చేశారు. పాఠశాల ప్రాంగణం చుట్టు పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముళ్ల పొదలను తొలగించాలని, నీరు నిల్వ ఉండే గుంతలను పూడ్చి వేయాలని, ఈగలు, దోమలు రాకుండా పాఠశాల పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పాఠశాలకు సంబంధించి ఆహారం అందించడంలో ఏమైనా సమస్యలు ఉంటే లెటర్ వ్రాసి పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలో వేయాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. దీనిపై విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలకు కావాల్సిన సదుపాయాల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రక్కనే ఉన్న సంబంధిత అధికారులతో విద్యార్థులు తెలిపిన పలు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మొంథా తుఫాను ప్రభావంతో సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని టెక్స్‌టైల్ పార్కులో దెబ్బతిన్న పరిసరాలను సందర్శించారు. టెక్స్‌టైల్ పార్కులో తుఫాను వల్ల ఏర్పడిన వరద ఉధృతి వల్ల దెబ్బతిన్న వసతులను, జరిగిన నష్టాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. టెక్స్‌టైల్ పార్కు పరిధిలోని కొట్టుకుపోయిన రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. తుఫాను వల్ల కలిగిన నష్టంపై పూర్తిగా నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ఇవ్వాలని ఆమె తెలిపారు. తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీటీసీడీవో పుష్పలత, ఎంపిడివో రవీందర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, వార్డెన్లు తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**నెక్కొండ, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారదలు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రైవేటు దళారుల వద్ద విక్రయించి మోసపోకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆశ్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా జడ్పీసీఈఓ, ఆర్డీవో, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎల్ల నరేష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్



సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, గరికపాటి హన్మంత్ రావు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, బొమ్మెరాబోయిన రమేష్, కున్సత్ నైజాం, కొత్తపల్లి రత్నం, మాజీ ఎంపీటీసీ బండారు పల్లి శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు రామరావు శిరీష, రాము, నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్, చెన్న కేశవులు గంధం రాజు,గందం సుధాకర్, మెడిద సంజీవరెడ్డి, రావుల రాజు, బానోత్ శ్రీధర్, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా దామోదర్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 2 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఎన్జీవో సంఘం బాధ్యులు తాటి దామోదర్ తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు టీపియూఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిని పిట్టా ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా తాటి దామోదర్ మాట్లాడుతూ తన నియమాగానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్, ప్రధాన కార్యదర్శి రాజమౌళి, ఎన్నికల అధికారిని ఉమాదేవిలకు



వింగతా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని దామోదర్ అన్నారు.

# రెండు కిలోమీటర్లే... కానీ రెండువేల గుంతలు..!!

**- ఈదారిలో ప్రయాణించాలంటే జంపింగ్‌లు చేయాల్సిందే..!!**

**- మాకేం పట్టదు అనేతీరులో అధికారులు.. ప్రజాప్రతినిధులు**

**బచ్చన్నపేట, నవంబరు 2 ప్రభాతవార్త :**



ఈ దారిలో వాహనదారులు ప్రయాణించాలంటే జంపింగ్‌లు మాత్రం చేయాల్సిందే సుమా... ఎందుకంటే రెండుకిలోమీటర్ల దూరం వరకే రెండువేల వరకు గుంతలు ఉంటే జంపింగ్‌లకు ఇక కొదవే లేదు కదా... అయినా ఈ దారిలో అందరితోపాటు ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా ప్రయాణిస్తూ జంపింగ్‌చేస్తు ప్రయాణిస్తుంటారు కూడా.. కానీ మాకేందుకులే అనే తీరులో వారి వ్యవహార శైలి ఉండడంతో నిత్యం ఈ రహదారిలో ప్రయాణించాల్సిన వాహనదారులు మాత్రం నరకయాతన పడాల్సిన దుస్థితి మాత్రం ఏర్పడింది. ఐతే ఈ రహదారి ఎక్కడో లేదు.. మన జనగామ నుంచి సిదినదపేట 365బి రాష్ట్రీయ రహదారిలో బచ్చన్నపేట మండలకేంద్రం నుంచి మధ్య రెండు కిలోమీటర్ల దూరంలో మాత్రం ఉండి ప్రమాదకరంగా తయారైంది. ఐతై వాహనదారులు గుంతలను తప్పించే ప్రయత్నంలో ఏమాత్రం అదుపుతప్పినా కూడా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతుండడం, రహదారి పక్కన చెట్లను ఢీకొంటున్న సంఘటనలు ఉన్నాయి. కాగా, రహదారికి సంబంధించిన అంచులుకూడా కోతకు గురికావడంతో వాహనాలు పొలాల్లోకి దూసుక వెళ్లుతున్నాయి. ఈ ప్రమాదాల నియంత్రణకు ఇప్పటికీ.. ఎప్పటికీ చర్యలేవే లేవా... అని ఆ రహదారిపై ప్రయాణించే వాహనదారులు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టరైనా చొరవ తీసుకుని ఈ రహదారికి సంబంధించిన అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన గంగం

**నర్మెట, నవంబరు 2 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన బైరగోని పార్వతమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందగా ఈ విషయాన్ని తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆయన వెంట బైరగోని సురేందర్, బర్ల భూపాల్‌రెడ్డి, గంగం రాజిరెడ్డి, గంగం సుధాకర్‌రెడ్డి, గంగం ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, రాజు, లక్ష్మయ్య, రాజుకుమార్, కనకరాములు, కరుణాకర్, భూమయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.